సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 136 | వెల : 4 | గురువారం 01 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



# వైభవంగా దేవినేని కుమారుడి వివాహం

### ☛వధూవరులను ఆశీర్వదించిన రేవంత్

**విజయవాడ,ఏప్రిల్30:** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివా హ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు-తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.

# మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

- ముంబై, కేరళ, ఎపిల్లో బిజీబిజీగా కార్యక్రమాలు
- ఎపిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్30:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1,2 తేదీల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు- న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం వివరాలు 2లో



# మోహన్ బాబుకు సుప్రీం షాక్

### - ఉల్లంఘన కేసులో స్టేకు నిరాకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని వివరాలు 2లో

# కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

●తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది ●విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్30:** కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు- కుల గణన చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కేంద్రం తలొగ్గిందని, కుల గణనకు అంగీకరించిందని ఆయన అన్నారు. మేము కుల గణన నిర్వహిస్తామని పార్లమెంట్‌లో చెప్పాము. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత వివరాలు 2లో

### సింగిల్ బెంచ్ ఉత్తర్వులు

# రద్దు చేయం

### - టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ



**హైదరాబాద్,ఏప్రిల్30:** తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం వివరాలు 2లో





# పదో తరగతి ఫలితాలు విడుదల

**హైదరాబాద్:** తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.



వివరాలు 2లో

# కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

- ●కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది
- ●మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు
- ●కేంద్రమంత్రి బండి సంజయ్

# తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు



వివరాలు 2లో

# జనాభా లెక్కలతోనే కులగణ

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ - వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య





**న్యూఢిల్లీ,ఏప్రిల్ 30:** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించి ందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిం చారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్విినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దు చేయం

(మొదటి పేజీ తరువాయి)

విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్త ర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఉత్తర్వులను సవా ల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

# మోహన్ బాబుకు సుప్రీం షాక్

(మొదటి పేజీ తరువాయి)

కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్ బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసి ంది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరపు న్యాయ వాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జ్‌షీట్‌లోనూ ఎంసీసీ ఉల్లం ఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపిం చారు మోహన్ తరపు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదు పరివిచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు..

# తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు



**- విబజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్**

**- విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్30** :తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విష యంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విష యంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది.ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది.డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు విన్న

# మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ-, ఎన్‌హెచ్‌ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ- మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తారు. ఇవి కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు చేస్తారు. అలాగే రూ.3680 కోట్ల విలవైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు. రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట - విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయూఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని మోదీ చేయనున్నారు. ఎపి పర్యటనకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని రాకకోసం అమరావతి ముస్తాబు అవుతోంది.

# కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

కులగణనను ప్రకటించారని అన్నారు. కులగణనపై ఎంత -టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్‌గా మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని, కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. పెహల్గామ్ దాడికి పాల్పడినవారు సరైన మూల్యం చెల్లించుకోవాలని, ఉగ్రవాదంపై పోరుకు తమ మద్దతు ఉంటు-ందని చెప్పారు. ప్రధాన మంత్రి ఊగిసలాడకూడదని, అరకొర చర్యలు తీసుకో రాదని, పెహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారిని అమరవీరులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయాన్ని బాధిత కుటు-ంబీ కులుతన ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు- వెల్లడించారు.

# జనాభా లెక్కలతోనే కులగణన

(మొదటి పేజీ తరువాయి)

కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కుల గణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా ఢిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

# కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

- కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది
- మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు
- కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,ఏప్రిల్30(:**దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు- కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులా నికి నష్టం వాటిల్ల కుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన



నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మోడీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. తెలంగాణసహా కొన్ని రాష్ట్ర ప్రభు త్వాలు నిర్వహించిన ఈ కులగణన సర్వేలో పారదర్శకత లేనేలేదని అన్నారు. రాజకీయ లబ్ది కోసమే సర్వేలు నిర్వహిస్తూ తమకు అను కూలమైన కులాల జనాభా పెంచుతూ, ఇతర కులాల జనాభాను తగ్గించే చూపే ప్రయత్నం చేశాయని.. తద్వారా సమాజంలో కులాల మధ్య కుమ్మలాటలు, అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ-రాబోయే జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలని ఈరోజు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు స్వాగతిస్తూ సహకరించాలని విజ&ఞప్తి చేస్తున్నట్లు- తెలిపారు.

# నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణ

- పలు కీలక నిర్ణయాలు తీసుకున్న పోలీస్ శాఖ
- రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌ల ఏర్పాటు
- పలు పోలీస్ స్టేషన్ల పేర్లు మార్పు
- వివరాలు వెల్లడించిన సిపి ఆనంద్

**హైదరాబాద్,ఏప్రిల్30 :** హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణలో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త నిర్ణయాలు, వాటి వివరాలను నగర పోలీస్ కమిషన్ సివి ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ ను 35 సంవత్సరాల తర్వాత పోలీసు పునః వ్యవస్థీకరణ చేయడానికి ఉత్తర్వులు చేసారు. ఈ క్రమంలో పలువురు సిఐలను భారీగా బదిలీ చేశారు. కొత్త ఉత్తర్వుల ప్రకారం రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌లు (సౌత్ ఈస్ట్,సౌత్ వెస్ట్), 11 కొత్త లా అండ్ ఆర్డర్ డివిజన్‌లు, ఒకటి అదనపు ట్రాఫిక్ జోన్ (ట్రాఫిక్ 3), మరో 11 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 71), 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 31) ఏర్పాటు చేసినట్లు- తెలిపారు. అలాగే నగరంలో ఉన్న 7 జోన్‌లకు 7 మహిళా పోలీస్ స్టేషన్‌లతో మహిళా భద్రతా విభాగం, ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్, ఐటీ- వింగ్, నార్కోటిక్స్ వింగ్ ఏర్పాటు చేసారు. ఈ మార్పుల కోసం అదనంగా 1200 మంది సిబ్బందిని మంజూరు చేసారు. గత 2 సంవత్సరాలుగా, పోలీసు స్టేషన్ హద్దులపై అలాగే కొత్త పోలీస్ స్టేషన్‌లకు వెళ్లడంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రజల నుండి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. ట్రాఫిక్ పోలీసులకు, లా అండ్ ఆర్డర్ పోలీసులకు కొన్ని ప్రాంతాలలో అధికార పరిధిపై గందరగోళం ఉండటం, సైబర్ క్రైమ్ వింగ్‌ను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని చర్చించి నివేదించడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మొత్తం హైదారాబాదు సిటీ పోలీసుకు మంజూరైన 17,020 మంది



సిబ్బందిని అంతర్గత సర్దుబాటు, పునః కేటాయింపులు మార్పులతో ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మార్పుల వలన రాబోయే పదేళ్ల వరకు హైదరాబాద్ నగర పోలీసులు బాగా పనిచేయటానికి అనుకూలంగా ఉంటుందని సిపి తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో 72వ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌గా టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసారు. ఇంతకు ముందు ఉన్న ఫిల్మ్‌నగర్ పిఎస్, మెహదీపట్నం పిఎస్ , గోల్కొండ పిఎస్ పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలను ఇప్పుడు కొత్తగా ఏర్పాటు- చేసిన టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. స్థానిక ప్రజలు తొందరగా గుర్తు పట్టడానికి వారికి అనువుగా ఒకటి లా అండ్ ఆర్డర్ డివిజన్ పేరు, మూడు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లకు స్థానికంగా ప్రసిద్ధి చెందిన అలాగే స్థానిక సూచనలను ప్రతిబింబించేలా పేర్లు మార్చారు. గోల్కొండ డివిజన్‌ను ఇప్పుడు టోలిచౌకి డివిజన్ గాను, సెక్రటేరియట్ పిఎస్‌ను లేక్ పిఎస్‌గా ను, హుమాయున్ నగర్ పిఎస్‌ను మెహదీపట్నం పిఎస్ గాను, షాహినాయత్ గంజ్ పిఎస్‌ను గోషామహల్ పిఎస్‌గా పేరు మార్చారు.లా అండ్ ఆర్డర్ డివిజన్ల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల హద్దులు ఉండాలని ప్రస్తుతము ఉన్న మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తీసేశారు. ఆగాగే ప్రస్తుతం ఉన్న లా ఆండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ల పరిధి ప్రకారం వాటికి సంబంధించిన ఏరియాల్లో పనిచేయడానికి ట్రాఫిక్ నాంపల్లి పీఎస్, ట్రాఫిక్ అంబర్‌పేట్ పీఎస్, ట్రాఫిక్ లంగర్ హౌస్ పీఎస్, ట్రాఫిక్ బహదూర్‌పుర పీఎస్, ట్రాఫిక్ నల్లకుంట పీఎస్‌ల పేర్లు మార్చి ట్రాఫిక్ గాంధీ నగర్ పీఎస్, ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ- పీఎస్, ట్రాఫిక్ కుల్సుంపుర పీఎస్, ట్రాఫిక్ ఛత్రినాకా పీఎస్, ట్రాఫిక్ సైదాబాద్ పీఎస్ లుగా పేర్లు మార్చారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏర్పాటు చేసారు. ఇందుకోసం ఒక ఇన్స్పెక్టర్, 8 సిబ్బంది ఏర్పాటు- చేయగా.. జువెనైల్ బ్యూరో యూనిట్ కు - ఒక ఇన్స్పెక్టర్ తో 7 మంది

# తిరువూరు శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో పాలీసెట్ పరీక్ష నిర్వహణ

**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** తిరువూరు నియోజకవర్గంలోని శ్రీవాహిని ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ కళాశాలలో 30-04-2025 తేదీన స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో పాలిసెట్ 2025 పరీక్ష నిర్వహించబడింది దీనికి సంబంధించి మొత్తముగా 1181 మంది దరఖాస్తు చేసుకోగా 983 మంది విద్యార్థులు హాజరైనారనీ పాలిసెట్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించబడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ నాగేంద్రబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరావు, సెక్రటరీ



ఊటుకూరు సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు మరియు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వై కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు

# కబ్జాదారులతో కొంతమంది పోలీసుల హస్తం


**వరంగల్** వరంగల్ ఎనుమాముల పరిదిలో మరో కబ్జా బాగోతం 14 వ డివిజన్ ఎనుమాముల ప్రతాపరుద్ర కాలనిలో ఘటన సర్వే నంబర్ 261 లో 295 గజాలలో సగం స్థలం కొనుగోలు ఇల్లు నిర్మాణం ఆ స్థలం నాదంటూ కబ్జాదారు ఆరోపిస్తూ దౌర్జన్యం ఇంటి నిర్మాణం నిలపాలంటూ దౌర్జన్యానికి పాల్పడుతున్న కబ్జాదారు అనుమతులు ఇంటి నంబర్ కరెంట్ అన్ని ఉన్నప్పటికీ దౌర్జన్యం గత పదేండ్లుగా సొంత ఇంటి కిరాయ వసూలు చేస్తున్న యజమాని బల్దియా అనుమతులతో గృహ నిర్మాణం చేపడుతున్న యజమాని బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారంటూ ఆరోపణ గత పదేండ్లు గా లేని కబ్జా దారు ఇల్లు నిర్మాణ సమయం లో ఇబ్బందులు పొలిటికల్ సెటిల్ మెంట్ బ్యాచ్ పనేనంటూ ప్రచారం కబ్జాదారుకు వత్తాసుగా ఇద్దరు డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కబ్జా చేయడమే కాక పోలీసులకు పిర్యాదు చేసిన కబ్జాదారు డివిజన్ నాయకులు,పోలీసుల హస్తం



ఉన్నట్టు ప్రచారం సివిల్ గొడవల్లో అత్యంత ఉత్సాహం చూపిస్తున్న పోలీసులు వరంగల్ పోలీస్ కమీషనర్ కి పిర్యాదు చేసిన బాధితులు సంబంధితఎసిపిదర్యాప్తుచేయాలంటూ వివరణ

# 6 లక్షల ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ** నియోజకవర్గ పరిధిలోని వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామానికి చెందిన అమిరెడ్డి మునమ్మ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 6 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు..


MULA SRINIVASULU, LLM., MBA.,
D. TO CHIEF MINISTER
VERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

Lr. No.4309/CMRF-LOC/2025, Dated:30-04-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA WHIP, dt.:26-04-2025

The Hon'ble Chief Minister desires that the treatment of Ami Reddy Mun Ram Reddy, Vattemla, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Ch has assured for sanction of an amount of Rs.6,00,000 (Rupees Six Lakh undergo MEDICAL.

Necessary action may please be taken for providing treatment to the in send the bill after completion of the treatment and thereafter furnish reimbursment of actual expenditure or above assured amount, whichever is les

With best wishes,

You

[ Vemula

# మైనర్‌పై అత్యాచార యత్నం రిమాండ్‌కు నిందితులు

**కొత్తూరు, ఏప్రిల్ 30 :** ఓ బాలికపై అత్యాచారానికి యత్నించిన ఇద్దరిని కొత్తూరు పోలీసులు



రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంజర్లలో చోటు చేసుకుంది. కొత్తూరు పోలీసుల వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పెంజర్లలో ఏప్రిల్ 28న బాలిక ఇంట్లో ఉండగా అదే గ్రామానికి చెందిన బీర్ల రమేశ్, గోదా కృష్ణయ్య ఆమె ఇంట్లోకి ప్రవేశించారు.లైంగిక కోరిక తీర్చుకోవాలనే ఉద్దేశంతో బాలికపై బలత్కారం చేయడానికి ప్రయత్నించారు. దీంతో బాలిక వారి నుంచి తప్పించుకొని పక్కింటి వారికి చెప్పింది. ఓ బాలికపై అత్యాచారానికి యత్నించిన ఇద్దరిని కొత్తూరు పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంజర్లలో చోటు చేసుకుంది.అయితే చిన్నారికి తల్లిలేదు. తండ్రి తాగుడుకు బానిసయ్యాడు. నాయినమ్మ ఉన్నప్పటికీ ఆమె గుడ్డిది. దీంతో పక్కింటి వారి ఫిర్యాదు మేరకు కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకునేందుకు సీఐ నరసింహారావు ఓ టీమ్‌ను ఏర్పాటు చేశారు. పోలీసులు గాలింపు చేపట్టి బీర్ల రమేశ్, గోదా కృష్ణయ్యను అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించారు.

# భూ భారతి చట్టం భూములకు రక్షణ కవచం

## భూమి ఉన్న ప్రతి రైతు కు భూ భద్రత మనిషికి ఆధార్ కార్డు లాగానే భూమికి భూదార్

**పటాన్ చెరు** భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సు లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన భూ భారతి చట్టం - 2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి శేరిలింగంపల్లి తహసీల్దార్ శ్రీ వెంకారెడ్డి రెవెన్యూ సిబ్బంది కార్పొరేటర్లు శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ , రాగం నాగేందర్ యాదవ్ , శ్రీ హమీద్ పటేల్ , శ్రీ జగదీశ్వర్ గౌడ్ , శ్రీ నార్నే శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. భూ భారతి – కొత్త ఆర్ ఓ ఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు..భూ భారతి చట్టం.. రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని %ూాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2025 లో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్థాయి అని, భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూ భారతి చట్టంలోఅప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనది అని,రైతు కు ఒక వేళ అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చు అని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ ,సి సి ఎల్ ఏ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చు అని,భూమి హక్కులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలంగాణ భూభారతి చట్టం ద్వార భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనానికి అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు ఇకపై భూవివాదాలకు స్థానం లేకుండా భద్రమైన భూమి హక్కులు అందరికీ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని %ూాజ% చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు.భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే



పరిష్కరించుకోవచ్చన్నారు,పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు.జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు,రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు.గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు,భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని %ూాజ% చైర్మన్ గాంధీ గారు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది చంద్రారెడ్డి, శ్రీనివాస్ ,అధికారులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంను పరిరక్షించాలి.

## రావుల శ్రీనివాస్ పర్యావరణ ప్రేమికుడు మరియు సామాజికవేత్త సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి.

**దామరచర్ల 30 ఏప్రిల్, ( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం ఇర్కిగూడెం గ్రామంలో రిజర్వుడు ఫారెస్ట్ భూమిలో అక్రమ మైనింగ్ మరియు కర్మాగారాల వల్ల వెదజల్లే వాయు కాలుష్యంతో అరుదైన ఆయుర్వేద ఔషధ వృక్షాలతో పాటుగా ఇతర మొక్కలు,పశుగ్రాసం,విధ్వంసానికి గురవుతుందని ఇటీవల కాలంలో వార్త కథనాలపై స్పందించిన ప్రకృతి ప్రేమికుడు రావుల శ్రీనివాసు వాస్తవ పరిస్థితులను పరిశీలించుట కొరకు బుధవారం ఈ ప్రదేశాన్ని సందర్శించి మీడియా ప్రతినిధితో పలు అంశాలపై మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మానవ అక్రమ కార్యకలాపాల వల్ల ప్రకృతి విధ్వంసం అవుతుందని తెలియజేస్తూ వెంటనే సంబంధిత ఉమ్మడి నల్లగొండ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులు, మైనింగ్ ఉన్నతాధికారుల తోపాటుగా అటవీశాఖ ఉన్నతాధికారులు మరియు స్థానిక రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి పర్యావరణంను పరిరక్షించుట కొరకు వాస్తవ అంశాలను అధ్యయనం చెయ్యాలని డిమాండ్ చేయడం జరిగింది. తద్వారా ద ఫారెస్ట్




కన్జర్వేషన్ యాక్ట్ 1980, ద వైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972, ద ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986, బయోడైవర్సిటీ యాక్టు 2002 లతోపాటుగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 "ఏ" ఆధారంగా పర్యావరణంను సంరక్షించి స్థానిక ప్రజల ఆరోగ్యాలతోపాటుగా వన్యప్రాణులు సంరక్షించాలని ప్రభుత్వ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.అలాగే పర్యావరణంను పరిరక్షించుట కొరకు అనేక మొక్కలు పెంచాలని తాను స్వచ్ఛందంగా గత ఐదు సంవత్సరాల నుండి అనేక ప్రాంతాలలో మొక్కలు నాటడం తోపాటుగా తోటి ప్రజలకు, విద్యార్థులకు అనేక అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నానని తెలియజేస్తూ,సమాజంలోని ప్రతి ఒక్కరు మొక్కలు నాటే బాధ్యత తోపాటుగా వృక్షాలను సైతం సంరక్షించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.అలాగే మన పూర్వకాలంలో పంట పొలాల గట్ల వెంబడి అనేక వృక్షాలను రైతులు స్వచ్ఛందంగా సంరక్షించే వారని ప్రస్తుత ఆర్థిక కోణంలో ఆ వృక్షాల నీడ పంట పొలాలపై పడి పంట దిగుబడిపై ప్రభావం చూపుతోందని దానికి ఫలితంగా అనేక వృక్షాలను రైతులు తొలగిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్రతి ఒక్క రైతు వారి పంట పొలాల గట్ల వెంబడి తిరిగి వృక్షాలను అభివృద్ధి పరచాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ ప్రాంతంలో పరిశ్రమల మరియు మానవ కార్యకలాపాల వల్ల పర్యావరణం చాలా ఘోరంగా దెబ్బతిన్నదని తెలియజేస్తూ వారి కార్యకలాపాల వల్ల దెబ్బతిన్న పర్యావరణంను తిరిగి సంరక్షించుట కొరకు ఈ ప్రాంతంలో వారి బాధ్యతగా అనేక వృక్షాలను సంరక్షించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ విధంగా ఎవరికి వారే స్వార్థంగా ఆర్థిక కార్యకలాపాలకు పర్యావరణంను దెబ్బతీస్తే భవిష్యత్తులో అనేక తీవ్రమైన పర్యావరణ పరిస్థితులు తలెత్తుతాయని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# డి ఎం హెచ్ ఓ అధికారినిపై దాడి పట్ల ఖండిస్తున్నాం మాదిగ మిత్రమండలి మరియు మాది హక్కుల దండోరా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి

**ఏప్రిల్ న్యూస్ 9 పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** పెద్దపెల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిని అన్న ప్రసన్న కుమారి పైన జరిగిన దాడిని ఖండిస్తూ ఆ దాడిల పాల్గొన్న గోదావరిఖని ప్రముఖ వైద్యులు హాస్పిటల్ నిర్వాహకులు పైన చట్టపరమైన చర్య తీసుకోవాలి జిల్లా వైద్యాధికారిని ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించి కలెక్టర్ ఆదేశానుసారం హాస్పిటల్ సందర్శించడం కోసం వస్తే లింగ నిర్ధారణ స్కానింగ్ రూమ్ తాళం పెట్టిన హాస్పటల్ యజమాన్యం ఒక్క జిల్లా డీఎంహెచ్వో అధికారికే మర్యాద లేని హాస్పటల్ నిర్వాహకులు ఒక దళిత మహిళ అని చిన్న చూపు చూస్తూ స్కాని రూమ్ తాళాలు కూడా తీయని హాస్పిటల్ యాజమాన్యం వెంటనే స్థానిక ఎమ్మార్వో గారి పిలిపించి తన ఆధ్వర్యంలో జిల్లా అధికారి హాస్పటల్ సిబ్బంది తాళాలు పగలగొట్టడం జరిగింది దాంట్లో బయటపడ్డ స్కానింగ్ బాగోతాలు జీర్ణించుకోలేని హాస్పిటల్ యజమాన్యం తనపై దాడి చేయడం కాకుండా స్థానిక మమత హాస్పిటల్ యజమాన్యం నాగిరెడ్డి డాక్టర్ రాజశేఖర్ గారు అలాగే పిల్లల డాక్టర్ ఫ్యాషన్



శ్రీనివాస్ అలాగే స్థానిక మాజీ మేయర్ రాహుల్ హాస్పిటల్ స్థానిక ప్రజా ప్రతినిధి మాజీ ఒక దళిత మహిళను చూడకుండా చేస్తామని బెదిరించడం ఇది సిగ్గుమాలిన చర్య దీనిపైన చట్టపరంగా ఈ డాక్టర్ల పైన చర్య తీసుకొని వారి ఆస్పటల్ సీల్ చేయాల్సిందిగా దాని సపోర్ట్ గా వచ్చిన ప్రజాప్రతినిధుల పైన చట్టపరమైన చర్య తీసుకోవాలి. డిమాండ్ చేస్తుంది దళిత మహిళ అయినా తనకు వయసుకు విలువ లేకుండా డాక్టర్లు ప్రజా ప్రతినిధులు బెదిరించి స్థానిక శాసనసభ్యులు అభివృద్ధి బాటలు నడుస్తే తనను తనను ఇబ్బంది పెడుతూ ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్న నాయకుల పైన కాంగ్రెస్ పార్టీ పెద్దలు చర్య తీసుకోవాలని దీని బాదులైన వారిపైన మహిళ డిహెచ్ఎం అధికారి పైన పెట్టిన కేసును ఎత్తివేయాలి వీరిపైన చట్టపర చర్య తీసుకోవాలి నాగిరెడ్డి రాజశేఖర్ శ్రీనివాస్ పైన ఎస్సీ ఎస్టీ కాంట్రాక్ట్ కేసు పెట్టాలి పెట్టాలి డిమాండ్ చేస్తున్నాం దళిత సంఘాల ఆధ్వర్యంలో మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య మాదిగ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పల్లె బాబు మాదిగ మాది హక్కుల దండోరా జిల్లా నాయకులు మైస రవీందర్ మాదిగ గొట్టే తిరుపతి నగేష్ రాములు ఈదునూరు కొమరయ్య మాటూరి శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# వెక్కిళ్లు అసలు ఎందుకు వస్తాయి..? ఇవి తగ్గాలంటే ఏం చేయాలి..?

మనకు వెక్కిళ్లు అనేవి సహజంగానే అప్పుడప్పుడు వస్తుంటాయి. సాధారణంగా భోజనం చేసే సమయంలో వెక్కిళ్లు రావడాన్ని మనం గమనించవచ్చు. కొందరు వేగంగా భోజనం చేసినప్పుడు లేదా భోజనం చేస్తూ ఎక్కువగా మాట్లాడుతున్నా, నీళ్లను టైముకు తాగకపోయినా కూడా వెక్కిళ్లు వస్తుంటాయి. ఇవి వచ్చేందుకు ప్రత్యేకంగా కారణాలు అంటూ ఏమీ ఉండవు. కానీ కొన్ని సార్లు వెక్కిళ్లు వస్తే వాటంతట అవే పోతాయి. కొన్ని సార్లు మాత్రం 48 గంటలకు పైగానే ఉంటాయి. శీతల పానీయాలను తాగేవారికి, మద్యం ఎక్కువగా సేవించే వారికి, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నవారికి, ఉష్ణోగ్రత సడెన్‌గా మారినప్పుడు, గాలిని బాగా పీల్చుకున్నప్పుడు, కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తింటే వెక్కిళ్లు వస్తుంటాయి.కారణాలు ఇవే.వెక్కిళ్లు వచ్చినప్పుడు సాధారణంగా చాలా మంది నీళ్లను తాగుతారు. కొన్ని సార్లు 48 గంటలు గడిచినా వెక్కిళ్లు తగ్గవు. అలాంటి సందర్భాల్లో కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించాలి. లేదంటే నాడీ మండల వ్యవస్థపై ప్రభావం పడుతుంది. నాడులు డ్యామేజ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కొందరికి గొంతులోకి వెంట్రుకలు లేదా ఇతర వస్తువులు వెళ్లినప్పుడు వెక్కిళు వస్తాయి. ట్యూమర్లు, కొవ్వు కణతులు ఉన్నా, తీవ్రమైన గ్యాస్ సమస్య ఉన్నా, గొంతులో గర గర, నొప్పి, మంట ఉన్నా వెక్కిళ్లు వస్తుంటాయి. డయాబెటిస్ ఉన్నవారిలో, ఎలక్ట్రోలైట్స్ అసమతుల్యత ఏర్పడినప్పుడు, కిడ్నీ వ్యాధులు ఉన్నవారిలోనూ వెక్కిళ్లు



సాధారణంగా తరచూ వస్తూనే ఉంటాయి.ఈ చిట్కాలను పాటించాలి..వెక్కిళ్లు వచ్చినప్పుడు కొందరు వెంట వెంటనే నీళ్లను తాగుతారు. ఇలా తాగితే వెక్కిళ్లు తగ్గవు సరికదా ఇంకా ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. వెక్కిళ్లు వచ్చినప్పుడు నీళ్లను చిన్న సిప్‌లా తాగి లోపలి నుంచి వచ్చే గ్యాస్‌ను వెంటనే నోటి ద్వారా త్రేన్పు రూపంలో బయటకు తీయాలి. దీంతో వెక్కిళ్లు వెంటనే తగ్గిపోతాయి. అంతేకానీ నీళ్లను వెంట వెంటనే తాగకూడదు. అలాగే ఒక పేపర్ బ్యాగ్‌ను తీసుకుని మీ నోటి చుట్టూ దాన్ని బిగించి అందులోకి గాలిని వదులుతూ పీలుస్తూ ఉండాలి. ఇలా చేస్తున్నా కూడా వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. వెక్కిళ్లు వచ్చినవారు వెంట వెంటనే శ్వాస తీసుకోకూడదు. నెమ్మదిగా గాలి పీల్చి వదులుతూ ఉండాలి. 1 నుంచి 5 వరకు లెక్క పెడుతూ గాలి పీల్చాలి. మళ్లీ అలాగే లెక్క పెడుతూ గాలిని వదలాలి. ఇలా చేస్తున్నా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.48 గంటలకు మించితే..నేలపై కూర్చుని మీ మోకాళ్లను ఛాతి వరకు తేవాలి. అందుకు అవసరం అయితే కాస్త ముందుకు వంగాలి. ఇలా చేస్తున్నా కూడా వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. అలాగే చల్లని నీళ్లను తాగితే వేగస్ నాడి యాక్టివేట్ అవుతుంది. ఇది వెక్కిళ్లు తగ్గేలా చేస్తుంది. గొంతులో ఐస్ నీళ్లను పోసి పుక్కిలిస్తున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. వెక్కిళ్లు బాగా వస్తున్నప్పుడు చక్కెర కూడా పనిచేస్తుంది. నోట్లో కాస్త చక్కెర వేసుకుని తింటున్నా కూడా వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. నిమ్మరసాన్ని చప్పరిస్తుంటే గొంతులో ఉండే నాడులు ఉత్తేజితం అవుతాయి. ఇవి వెక్కిళ్లను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. పావు టీస్పూన్ వెనిగర్‌ను తీసుకుని చప్పరిస్తున్నా కూడా వెక్కిళ్లను తగ్గించుకోవచ్చు. వెక్కిళ్లు మనకు వచ్చే అతి సాధారణ సమస్యే అయినప్పటికీ కొన్ని సందర్భాల్లో ఇవి ప్రాణాంతకం అవుతాయి. కనుక 48 గంటలకు మించి ఇవి ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా

### కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్



**అడ్డగుట్ట, ఏప్రిల్ 30, :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా ఇస్తుందని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన యాదగిరి కుమారుడు అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు..దీంతో వారు స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ నీ కలిసి విషయాన్ని తెలియజేశారు. వెంటనే కార్పొరేటర్ విషయాన్ని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన బాధితుడి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. అందులో భాగంగా చికిత్స నిమిత్తం రూ.3.50 లక్షలు మంజూరు అయ్యాయి.దీంతో కార్పొరేటర్ బుధవారం బాధిత కుటుంబానికి వాటికి సంబంధించిన ఎల్ ఓ సి పత్రాలను అందజేశారు.

## జగద్గిరిగుట్ట లో ఘనంగా పరశురాముడి జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30, :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్టపై గల పరశురాముడి దేవాలయంలో బుధవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని పరశురామ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న కమిటీ హాల్ కు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు రాం గోపాల్ సింగ్, సునీల్ సింగ్, సౌరభ్ సింగ్, రాజేష్ సింగ్, ముకేశ్ సింగ్, మోహన్ సింగ్, ఐపి సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మారెమ్మ మహాలక్ష్మి ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30, :** అక్షయ తృతీయ పండుగను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో గల సమయపురం మారెమ్మ మహాలక్ష్మి దేవాలయంలో 18వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటేష్, ప్రభాకర్, నాగరాజు, త్రివేణి, ఆలయ ధర్మకర్త బి.రామకృష్ణ, చందు, రవి, తిరుమల్ రెడ్డి, శివ్ రాజ్, రవి చారి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎమ్మార్వోలని తక్షణమే మార్చేయాలి

### బీజేపీ నేత ఆకుల సతీష్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 :** మార్చాల్సింది గిర్దావర్లను కాదు , కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండల ఎమ్మార్వోలని తక్షణమే మార్చేయాలని బీజేపీ నేత ఆకుల సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మారిన గత ఎమ్మార్వోలను కొనసాగిస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వానికి , స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులే సమాధానం చెప్పాలన్నారు. మండల ఎమ్మార్వోలను మార్చాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రభుత్వ భూములు అప్పనంగా కబ్జాలకు సహకరించిన రెవెన్యూ అధికారులు ఇంకా కొనసాగుతున్నారంటే ప్రభుత్వాలు మారిన కబ్జాలు మాత్రం ఆగకపోవడమే రెవెన్యూ అధికారుల సహకారమే అని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

## పత్రికా సమావేశం నిర్వహించిన.... రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి రెడ్డి రెడ్డి వారి గురవారెడ్డి......

**ఏర్పేడు మండలం:** శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం నందు అమరావతి రాజధాని పనులు పునర్నిర్మానంపై పత్రికా సమావేశం నిర్వహించిన రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి. రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అయిన ప్రజా రాజధాని అయిన మన అందరి రాజధాని అమరావతి పనుల పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రివర్యులు నవ్యాంధ్ర నిర్మాత సైబరాబాద్ నిర్మాణ కర్త అమరావతి సృష్టికర్త అయినటువంటి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీ సారథ్యంలో రెండో తారీకున ప్రారంభించడం శుభ పరిణామం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అమరావతి రాజధాని అన్ని విధాల ఉపయోగకరం అన్నారు 2014 నుండి 19 వరకు నారా చంద్రబాబునాయుడు పై ఉన్న నమ్మకముతో 29 వేల అన్ని వర్గాలకు చెందిన రైతు కుటుంబాలు 33 వేల ఎకరాలను భూ సమీకరణ విధానం ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు ఆరోజు రైతుల త్యాగాలకి విలువనిస్తూ అమరావతి రాజధాని నిర్మాణాన్ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది మరి 2019లో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తన సైకో విధానాలతో అమరావతి రాజధానిని విధ్వంసం చేసి రాజధాని రైతులను కులాల పేరుతో ప్రజల్లేకి విష ప్రచారాన్ని పంపి వారందరినీ నట్టేట ముంచి నటువంటి దుర్మార్గమైన సైకో జగన్మోహన్ రెడ్డి అన్నారు మరి ఆనాడు మంత్రులుగా ఉన్న బొత్స సత్యనారాయణ రాజధాని ప్రాంతాన్ని స్మశానమన్నారు స్పీకర్ గా ఉన్న వ్యక్తి రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చి ఎడారి అన్నారు మరి గత 19 24 మధ్య ఐదు సంవత్సరాల కాలం మరి ఆ ఎడారి స్మశానం నుంచి పరిపాలన సాగించారా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం ఆనాడుచంద్రబాబు నాయుడు కట్టినటువంటి సచివాలయం అసెంబ్లీ శాసన మండలి భవనాల నుండి నుంచి పాలన చేసిన జగన్ ఏం సమాధానం చెప్తాడని తెలుగుదేశం పార్టీ తరఫున ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నామన్నారు రాజధాని రైతులు శాంతియుతంగా 1500 రోజులు పైచిలుకు వివిధ మార్గాలలో నిరసన తెలిపి అదే



విధంగా అమరావతి నుండి తిరుమలకు పాదయాత్రగా వస్తే వారిని ఏ విధంగా ఇబ్బంది పెట్టారో వారి మీద ఏ విధంగా అక్రమ కేసులు పెట్టారు మనమంతా చూసామన్నారు మరి స్థానికంగా శ్రీకాళహస్తిలో కూడా అప్పటి శాసన సభ్యుడుగా ఉననటువంటి మధుసూదన్ రెడ్డి ఏ విధంగా ఇబ్బంది పెట్టాడో ప్రజలందరికీ తెలుసు అందువలన ఎన్నికల్లో వారికి వారి పార్టీకి గోరిగట్టారని ప్రతి పక్ష స్థానం గల్లత్తు చేశారు అని అన్నారు మరి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈరోజు రాజధాని నిర్మాణాన్ని అక్కడ భవనాలను నాణ్యతని ఐఐటి నిపుణుల ద్వారా పరిశీలించి మరియు ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఒప్పించి మెప్పించి 15 వేల కోట్లు ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతా ఉంది అన్నారు 49 వేల కోట్ల అభివృద్ధి పనులను అనుమతులు సాధించడం జరిగిందన్నారు నిరంతరం ప్రజల కోసం ప్రజల పక్షా నుండి అహర్నిశలు కష్టపడే మహానేత నారా చంద్రబాబునాయుడు అన్నారు అదేవిధంగా మరి చంద్రబాబు నాయకత్వంలో కూటమీ ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా వేలాది కోట్ల రూపాయల్ని కేంద్రం నుంచి తీసుకొచ్చి కాపాడడం జరిగింది మరి అదేవిధంగా ప్రత్యేక రైల్వే జోన్ తీసుకురావడం జరిగింది రైల్వే లైన్ల అభివృద్ధిని 1300 కోట్లు పైచేలుకు సాధించడం జరిగిందన్నారు మరి కేంద్ర ప్రభుత్వం సఖ్యత గుండి నిరంతరం నవ్యాంధ్ర అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తున్నటు వంటి ముందుచూపు కలిగినటువంటి మన కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడేటటువంటి ఒక దార్శినికుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు గతంలో విజన్ 20 20 తో ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ లాంటి నగరాన్ని నిర్మించినటువంటి ఆ యొక్క పలాలను తెలుగు ప్రజలకు అందించినటువంటి గొప్ప నాయకుడు అయినటువంటి నారా చంద్రబాబు నాయుడు గారు తన అనుభవాన్ని రంగరించి ఈరోజు విజన్ 2047 లక్ష్యముతో పనిచేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించే దాంట్లో భాగంగా లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకురావడం మరి ఒక నిబద్ధత కూడినటువంటి పరిపాలన అందించడం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సమపాళ్లలో ప్రజలకు అందించేటటువంటి గొప్ప నేత నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం అన్నారు మరి రేపు జరుగుతున్నటువంటి అమరావతి పునర్నిర్మాణం పనులను శంకుస్థాపన చేయడానికి విచ్చేస్తున్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ కి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి మన అమరావతి నిర్మాణంలో మనము కూడా పాలుపంచుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ మరి రాజధాని అమరావతిలో అన్ని కులాల ప్రజలు మమేకమై ఆనాడు 33,000 ఎకరాలని చంద్రబాబు నాయుడు గారి పై నమ్మకము తో ఇవ్వడం జరిగింది మరి వాళ్ళ పోరాట ఫలితం ప్రజలందరూ 2024 ఎన్నికల్లో విధ్వంశికర మైనటువంటి ఆ ప్రజావేదిక కూల్చివేతతో అమరావతిని అటకెక్కించి పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేయలేనటువంటి ఒక అసమర్థమైన ఆటవికమైన పరిపాలన సాగించేటటువంటి సైకో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పడం జరిగింది అన్నారు ఈ పత్రిక సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్ పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్య నిర్వాహకకార్యదర్శి అస్మత్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర చౌదరి నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య ఎస్సీ సెల్ నాయకులు దారా పండు పార్టీ బీసీ నాయకులు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాజీపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి



**ఉమ్మడి వరంగల్** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట డివిజన్ పరిధిలోని కాజీపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనం తరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డిను అడిగి తెలుసుకొవడంతో పాటు,స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్ని సెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐ ని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్ వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పని తీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలు సూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట కాజీపేట్ ఏసీపీ తిరుమల్, ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్. ఐ.లు నవీన్, శివకృష్ణ, లవణ్ కుమార్ పాల్గోన్నారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్ సూర్యాపేట షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**సూర్యాపేట జిల్లా:**సూర్యాపేట టౌన్ మహిళా రక్షణ చట్టాలు, మహిళల పట్ల వేధింపులపై పిర్యాదు, డయల్ 100, సైబర్ మోసాల నుండి రక్షణ, బాల్య వివాహాలు, లింగ నిర్ధారణ, మూఢనమ్మకాలు, సత్ప్రవర్తనతో పిల్లల పెంపకం మొదలగు అంశాలపై షాపింగ్ మాల్ మహిళా వర్కర్స్ కి అవగాహన కల్పించడం జరిగినది. సందర్భంగా షీ టీమ్స్ ఇన్చార్జి మహిళా ఎస్సై నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళల రక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగం చేసే చోట మహిళలను గౌరవించాలని అన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్ వారికి ఫిర్యాదు చేయాలని అన్నారు, సాంకేతికత పెరగడం వల్ల అదే స్థాయిలో సైబర్ మోసాలు మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులు మెసేజ్లు అవగాహన లేకుండా అపరిచితులు తెలపడం బ్యాంక్ అకౌంట్ వివరాలు వ్యక్తిగత వివరాలు అపరిచితులు తెలపడం వల్ల సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. సైబర్ మొడం జరిగితే వెంటనే 1930 కి పిర్యాదు చేయాలని కోరారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన మహేష్

**కడ్తాల్, ఏప్రిల్ 30 :** బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితను బుధవారం కడ్తాల్ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, కడ్తాల్ మండలం ఎక్వయిపల్లి గ్రామ బీ ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ ఎమ్మెల్సీ కవితను హైదరాబాద్ లో బుధవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



## సెల్ ఫోన్ దొంగిలించి.. డబ్బులు ట్రాన్స్ఫర్ చేసిన వ్యక్తి అరెస్ట్

### ఐదు సెల్ ఫోన్ లు, ఆటో స్వాధీనం



**కడ్తాల్, ఏప్రిల్ 30 :** చిన్నప్పటి నుంచి ఏ పనులు చేయకుండా మద్యం తాగుతూ చోరీలకు పాల్పడుతున్న ఓ వ్యక్తి కడ్తాల్ పోలీసులు అరెస్ట్ చేసి కేసూ నమోదు చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. బుధవారం కడ్తాల్ సీఐ గంగాధర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కడ్తాల్ పట్టణంలో ఏప్రిల్ 9న బస్ స్టాండ్ లో బడంగ్ పెట్ లోని సరస్వతినగర్ కు చెందిన మేకల కళ్యాణ్, అతని అనుచరులు ఆవుల శ్రీను, వెంకట రమణమ్మ, రాకేష్ అనే వీళ్ళు కడ్తాల్ లో బస్ లో ఎక్కిఓ వ్యక్తి దగ్గర సెల్ ఫోన్ చోరీ చేసి ఫోన్ పే లాక్ తెలుసుకొని అతని అకౌంట్ నుంచి రూ. 82.600వేరే అకౌంట్ కు బదిలీ చేశారు. ఈ విషయాన్నీ కడ్తాల్ కు చెందిన బాధితుడు సిమ్మయ్య పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. కేసూ నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు. మరో సారి చోరీ చేయడానికి కళ్యాణ్ అనే వ్యక్తి మైసిగండికి రాగ వారిని పట్టుకొని విచారించగా చోరీ చేసిన విషయం ఒప్పుకున్నారు.

## బిటిరోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**కడ్తాల్, ఏప్రిల్ 30 :** కడ్తాల్ మండలం కనుగుబాయి తండా నుంచి గానుగుమర్ల తండాకు బిటి రోడ్డు, పోచమ్మ గడ్డ తండా కు అండర్ డ్రైనేజ్ మంజూరు చేయాలని కోరుతూ బుధవారం సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జర్పుల లక్పతి నాయక్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి బిటి రోడ్డుతో పాటు, అంతర్గత మురుగుకాల్వ నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి అందించినవారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బీక్యా నాయక్, నాయకులు మొత్యా నాయక్ తదితరులు ఉన్నారు.

## పది ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



**కడ్తాల్, ఏప్రిల్ 30 :** ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఎస్సి ఫలితాలలో కడ్తాల్ మండల టాపర్ గా మైసిగండి ఆశ్రమ పాఠశాల విద్యార్థి మహేష్ 516 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు. కడ్తాల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి కరిస్మా 514మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు. కడ్తాల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలా ఫలితాలు ఇలా ఉన్నాయి. ఎక్వాయిపల్లి 26. 6శాతం, రావిచెడ్ 68. 7శాతం, కడ్తాల్ బాలికల పాఠశాల 60. 3శాతం

# లొల్ల గ్రామం వద్ద త్రీ వెల్ సైఫాన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట:**ముంపు సమయాల్లో రైతుల వెతలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.ఇందులో భాగంగా ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామం వద్ద సైఫాన్ ను అభివృద్ధి పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకు స్థాపన చేశారు.స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ నిధుల నుండి 2 కోట్ల 34 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేయనున్న ఈ పనులు లొల్ల,వాడపల్లి,ర్యాలీ గ్రామాల మీదుగా జరగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సైఫాన్ అభివృద్ధి పరచడం వల్ల రైతులకు మేలు జరగనుండటంతో ఆ గ్రామాల రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి హై వోల్టేజ్..

**ఎలక్ట్రికల్ సామాగ్రి డామేజ్..!**

**లబోదిబో మంటున్న విద్యుత్ వినియోగదారులు**



**కొయ్యూరు:**బుధవారం అర్ధరాత్రి హై వోల్టేజ్ విద్యుత్ సరఫరా కావడంతో మండల కేంద్రమైన రాజేంద్రపాలెం గ్రామంలో పలువురు విద్యుత్ వినియోగదారులకు చెందిన విద్యుత్ ఆధారిత గృహోపకరణ సామాగ్రి కాలిపోయి వినియోగదారులు లబోదిబోమంటున్నారు. బుధవారం అర్ధరాత్రి అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అటు పోయి విద్యుత్ సిబ్బంది విద్యుత్తు పునరుద్ధరణ కు సంబంధించి చేసిన ప్రయత్నంలో విద్యుత్తు సరఫరా రావడం వెనువెంటనే నిలిచిపోవడం ఇలా రెండు దఫాలు జరిగి, మూడోసారి కి హై వోల్టేజ్ రావడంతో గ్రామానికి చెందిన టేకుమూడి కృష్ణ, గండేపల్లి లక్ష్మి, ఎస్. సత్యవతి, సెగ్గే రోజా, పానీ పూరి బాయ్ తదితర చాలామంది వినియోగదారులకు చెందిన ఫ్యాన్లు, గ్రైండర్లు, కూలర్లు, సెల్ఫోన్ చార్జర్లు, బల్బులు హై వోల్టేజ్ విద్యుత్ తో కాలిపోయాయి. దీనితో విద్యుత్ వినియోగదారులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషయమై విద్యుత్ శాఖ సిబ్బందిని వివరణ కోరగా.. రాజేంద్రపాలెంలో విద్యుత్ వైర్లపై కొబ్బరి మట్ట పడటంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిందంటూ వివరించారు.

# సత్యవరం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు**





**పాయకరావుపేట :**సత్యవరం గ్రామంలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు హామీ ఇచ్చారు.రాష్ట్ర రాష్ట్ర హోమ్ వ్యవహారాలు, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు బుధవారం ఆయన టిడిపి శ్రేణులతో కలిసి మండలంలోని సత్యవరం గ్రామంలో విద్యుత్, నీటిపారుదల విభాగంతో పాటు గ్రామంలో గల రహదారి సమస్యలపై రైతులు సహా గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించారు.గ్రామంలో వివిధ విభాగాలకు సంబంధించి అపరిష్కృత సమస్యలపై గ్రామస్తులతో చర్చించిన ఆయన గ్రామంలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు హామీ ఇచ్చారు.గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న అపరిష్కృత సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన మండల టిడిపి అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబుకు గ్రామస్తులు సహా టీడీపీ నాయకులు,పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు కంకిపాటి వెంకటేశ్వరావు, చింతకాయల రాంబాబు గారు,బొంది కాశీ విశ్వనాథ్,కీర్తి సీతారం,వడ్డాది వాసు,సిద్ది రెడ్డి నాగేశ్వరావు, వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీనివాస్,కూలి నానాజీ, కొండబాబు పాల్గొన్నారు

# వేసవిలో వేడికి విరుగుడు.. ఉదయాన్నే ఇది తాగితే చాలు ఆరోగ్యం ఫుల్!

వేసవి వచ్చేసింది! మండుతున్న ఎండలు, ఉక్కపోత, పెరిగిన ఉష్ణోగ్రతలు మనల్ని నీరసపరుస్తాయి. ఈ సమయంలో శరీరాన్ని చల్లగా, ఉత్సాహంగా ఉంచడానికి మనం రకరకాల శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్ ఆశ్రయిస్తాం. అయితే, వాటిలో చాలా వరకు చక్కెర, కృత్రిమ రంగులు, రసాయనాలతో నిండి ఉంటాయి. ఇవి తాత్కాలిక ఉపశమనం ఇచ్చినప్పటికీ, దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో మన సంప్రదాయ పానీయమైన 'రాగి జావ' ఒక అద్భుతమైన, సహజసిద్ధమైన ప్రత్యామ్నాయం. ముఖ్యంగా వేసవిలో ఉదయాన్నే ఖాళీ కడుపుతో రాగి జావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు.శరీరాన్ని చల్లబరుస్తుంది:వేసవిలో రాగి జావ తాగడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనం ఇదే. రాగి సహజంగానే శరీరంలోని అధిక వేడిని గ్రహించి, చల్లదనాన్ని అందిస్తుంది. ఉదయాన్నే ఒక గ్లాసు రాగి జావ తాగితే, పగలంతా ఎండలో తిరిగినా శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. ఇది ఒక సహజసిద్ధమైన కూలెంట్‌లా పనిచేస్తూ, వడదెబ్బ తగలకుండా చూస్తుంది.తక్షణ శక్తినిస్తుంది: ఉదయం నిద్ర లేవగానే శరీరం రోజంతా చురుగ్గా పనిచేయడానికి శక్తి అవసరం. రాగి జావలో సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి నెమ్మదిగా జీర్ణమై, క్రమంగా శక్తిని విడుదల చేస్తాయి. దీనివల్ల ఉదయం తాగిన జావ మధ్యాహ్నం వరకు మిమ్మల్ని నీరసం దరి చేరకుండా చేస్తుంది. ఉదయాన్నే కాఫీ,టీ ల బదులు రాగి జావ తీసుకుంటే మంచి శక్తి లభిస్తుంది.జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది : రాగిలో పీచు పదార్థం (డైటరీ ఫైబర్) అధికంగా ఉంటుంది.ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది,మలబద్ధకాన్ని నివారిస్తుంది. వేసవిలో ఆహార నియమాలు మారడం వల్ల కలిగే కడుపు సంబంధిత సమస్యలకు రాగి జావ ఒక మంచి పరిష్కారం. ఉదయాన్నే తాగడం వల్ల ప్రేగు కదలికలు సాఫీగా జరిగి, రోజంతా కడుపు తేలికగా ఉంటుంది."సరిగ్గా నిద్ర పోవటం లేదా? అయితే మీకు ఈ రోగాలు గ్యారెంటీ!" ఎముకలకు బలం : మనలో చాలా మంది క్యాల్షియం కోసం పాలపైనే ఆధారపడతారు. కానీ రాగిలో పాల కంటే కూడా క్యాల్షియం ఎక్కువగా ఉంటుందని మీకు తెలుసా? ఉదయాన్నే రాగి జావ తాగడం వల్ల శరీరానికి కావాల్సిన క్యాల్షియం పుష్కలంగా లభిస్తుంది. ఇది ఎముకలు, దంతాలు బలంగా తయారవడానికి సహాయపడుతుంది. పిల్లల ఎదుగుదలకు, వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల బలహీనతను నివారించడానికి రాగి జావ చాలా ముఖ్యం. బరువు తగ్గడానికి సహాయపడుతుంది : బరువు తగ్గాలనుకునే వారికి రాగి జావ ఒక ఆదర్శవంతమైన అల్పాహారం. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. దీనివల్ల అతిగా తినడాన్ని నియంత్రించవచ్చు. అలాగే, ఇందులో కొవ్వు శాతం చాలా తక్కువ. మధుమేహానికి మేలు : రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అంటే, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుంది. చక్కెర కలపకుండా ఉప్పు లేదా మజ్జిగతో రాగి జావ తాగడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మేలు జరుగుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంచడానికి ఇది సహాయపడుతుంది. "పుచ్చకాయ తిన్న వెంటనే ఇవి తినొద్దు... ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" పోషకాల గని : రాగి క్యాల్షియంతో పాటు, ఇనుము, ప్రొటీన్లు, విటమిన్లు , జింక్, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలకు కూడా గొప్ప మూలం.

# పల్లెనిద్ర కార్యక్రమంలో చింతలపూడి సిఐ రాజశేఖర్ ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న





**. లింగపాలెం:-**చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ మరియు ధర్మాజిగూడెం ఎస్ఐ వెంకన్న వారి యొక్క సిబ్బంది తో కలిసి యడవల్లి గ్రామం, లింగ పాలెం మండలం, ఏలూరు జిల్లా గ్రామస్థులతో పోలీసుల నేరుగా మమేకం - పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించినారు ఏలూరు జిల్లా పోలీసు శాఖ, ప్రజల రక్షణతో పాటు ప్రతి గ్రామస్తుడి తో సత్సంబంధాలను నెలకొల్పే దిశగా కృషి చేస్తోంది. ఈ దృష్టితో, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశానుసారం "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని యడవల్లి గ్రామంలో నిర్వహించారు. జంగారెడ్డి గూడెం డీఎస్పీ రవిచంద్ర పర్యవేక్షణలో, చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ మరియు ధర్మాజి గూడెం ఎస్ఐ శ్రీ వెంకన్న నేతృత్వంలో స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి జరగింది. పోలీసు అధికారులు గ్రామ ప్రజలతో ముఖాముఖి సమావేశమై, వారి సమస్యలు, ఆందోళనలు విన్నారు.నేర నివారణ, సైబర్ మోసాలు, మహిళల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పోలీస్ సేవలపై ప్రజల్లో విశ్వాసాన్ని బలపరిచే విధంగా చర్చలు నిర్వహించారు.సైబర్ నేరాల నివారణకు 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.అత్యవసర సేవల కోసం డయల్ 112 నంబరును వినియోగించుకోవాలన్నారు.గోప్యమైన సమాచారం అందించాలనుకుంటే జిల్లా ఎస్పీ వాట్సాప్ నంబర్ 9550351100కి మెసేజ్ పంపవచ్చని తెలిపారు.మాదకద్రవ్యాల సమాచారం కోసం 1972 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. సమా చారం ఇచ్చిన వారి గోప్యతను కచ్చితంగా రక్షిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చింతలపూడి ఇన్స్పెక్టర్ శ్రీ సిహెచ్. రాజశేఖర్ మాట్లాడుతూ, "పోలీసు శాఖ ప్రజలతో మమేకమ వుతూ,నిత్యం భద్రతా పర్యవేక్షణతో పాటు మానవీయ మూల్యా లను కూడా చాటిచెప్పే విధంగా "పల్లె నిద్ర"వంటి కార్య క్రమా లు కీలకం" అని పేర్కొన్నారు.పోలీసు సేవలపై విశ్వాసాన్ని బల పరచడమే లక్ష్యంగా పల్లెనిద్ర ప్రయాణంకొనసాగిస్తున్న చింతల పూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ మరియు వారి యొక్క సిబ్బంది

# నూతన ఉప విద్యుత్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన మంత్రి వాసంశెట్టి శుభాష్



**రామచంద్రపురం** నియోజకవర్గంలో లో వోల్టేజ్ సమస్యను అధిగమించడానికి వెల్ల గ్రామం వద్ద నూతన 33/11 కెవిఉప విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. బుధవారం మంత్రి వెల్ల గ్రామంలో నూతనంగా నిర్మించదలచిన 33/11 కేవి ఉప విద్యుత్ కేంద్రానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ద్రాక్షారామ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో వేసవి కాలంలో అధిక లోడ్ కారణంగా ఉప విద్యుత్ కేంద్రంపై భారం పడుతుండడంతో లో వోల్టేజ్ సమస్యలు తలెత్తుతునాయన్నారు. లో వోల్టేజ్ సమస్యలను అధిగమించడానికి నూతనంగా వెల్ల గ్రామంలో రూ 3 కోట్ల 5 లక్షల 67 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా 33/11 కే వి ఉప విద్యుత్ కేంద్రాన్ని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడం మూలంగా ద్రాక్షారామ విద్యుత్ ఉపకేంద్రం పై లోడు భారం తగ్గడం తోపాటు వెల్ల, వెల్ల సావరం, ఏరుపల్లి, హసన్బాద, ఉండూరు, బికె పాలెం, ద్రాక్షారామ, కన్నడ తోట, ఆదివారపు పేట గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం వీలవుతుందన్నారు. పనులు వేగవంతం చేసి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు రామచంద్రపురం నియోజకవర్గంలో ఎక్కడ లో వోల్టే సమస్య తలెత్తకుండా చూడాలని విద్యుత్ అధికారులను మంత్రి ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా మూడు కిలోవాట్ల వరకు సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పరచుకుని విద్యుత్తు ఆదా చేయడానికి రాయితీను అందిస్తుందన్నారు.ఒక కిలో వాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్లను ఏర్పరచుకోవడానికి 30 వేలు ,2 కిలో వాట్లు ఇతే 60 వేలు, మూడు కిలోవాట్ల సామర్థ్యం గల రూఫ్ టాప్లను ఏర్పరచుకోవడానికి గరిష్టంగా 78000 వరకు రాయితీని ప్రభుత్వం అందిస్తుందన్నారు.బీసీలకు అయితే అదనంగా మరో 20 వేల రూపాయలు సబ్సిడీ అందించడం జరుగుతుందని..ఎస్సీ వినియోగదారులైతే పూర్తిగా ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పరుస్తారన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఈ యడ్ల విజయానంద్, ఈఈ కే రత్నారావు, డి ఈ ఈకే మురళీమోహన్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రమణారావు, రామచంద్రపురం ఎంపీపీ అంబటి భవాని, ద్రాక్షా రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రత్యేక డిఎస్సీ కొరకు మే 2 న జరిగే రాష్ట్ర మన్యం బంద్ ను జయప్రదం చెయ్యండి..

**ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు కిలో మోస్య,సోమేల నాగులు ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి కొరకు డిమాండ్..**



**అనంతగిరి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్ పై ఆదివాసీ ప్రజా సంఘాలు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసాయి.షెడ్యూల్ ఏరియాలో 100 శాతం ఆదివాసీ రిజర్వేషన్ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గిరిజన నేతలు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో మే 2 వ తేదీన జరిగే రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు కిల్లో మోస్య, సోమేల నాగులు,ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఏప్రిల్ 20న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, షెడ్యూల్ ఏరియాలో 100 రిజర్వేషన్ పై ఎటువంటి స్పష్టత లేకుండా ఇవ్వడం వల్ల ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 400 పోస్టులకు గాను,కేవలం 24 ఎస్టీటీ పోస్టులు కేటాయించడంతో 94 శాతం పోస్టులు నాన్ ట్రైబల్స్ వెళ్లాయని చెప్పారు.గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 3 ని సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో,రెగ్యులేషన్ 1ఆఫ్ 2021ను ఆమోదించినప్పటికీ, ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టలేదని వాపోయారు. 2024లో అరకు సభలో 2023 లో ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో 2024 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి ఆదివాసులకు 100% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ,దానిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని నేతలు ఆరోపించారు.రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ ప్రకారం గవర్నర్ అనుమతి లేకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వాలన్న,టిఎసి అభిప్రాయాన్ని పరిగణలకు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సంఘాల నాయకులు కొన్ని డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశారు.1) గిరిజన అభ్యర్థులకు ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి.2) ఏజెన్సీ ప్రాంతంలో 100% రిజర్వేషన్ చట్టబద్ధంగా అమలు చేయాలి.3) ఏజెన్సీ పోస్టులను జనరల్ డిఎస్సి నోటిఫికేషన్ నుంచి మినహాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.


# కార్యదీక్ష తో పని చేస్తే పదవులు వరిస్తాయి






**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** దేశానికి ఉపయోగపడే నాయకులను తయారు చేసే కర్మగారం భారతీయ జనతా పార్టీ అని కార్యదీక్షతో పనిచేసే ప్రతి కార్యకర్తను పదవులు వరి స్తాయని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు.తాడేపల్లిగూడెం ఈత కూట సత్యనారాయణ స్మారక కిరాణా వర్తక సంఘంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సభకు నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు కార్యకర్తలు నేతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాలను వివిధ కేంద్ర పథకాల అమలు తీరును పరిశీలించాలని సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు.అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలను కార్యకర్తలు విధిగా వీటిని సందర్శించాలన్నారు. పిల్లలకు పెట్టె పౌష్టికాహారం లో భాగంగా గుడ్డు, పాలు తగు పరిమాణం లో ఉన్నాయా లేదో చూడాలని, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు నెలనెలా ఇచ్చే పౌష్టికాహారం సరిగా అందుతుందో లేదో వాకబు చేయాలన్నారు. వారానికి ఒకసారి ఆయా కేంద్రలను సందర్శించాలని,ఉపాధి హామీ పనులు పరిశీలిం చాలని దిశా నిర్దేశం చేశారు.బాధ్యత తో పనిచేస్తే ప్రతి కార్యకర్త మంచి నాయకుడిగా గుర్తింపు పొందుతారని, పదవులు వేదుక్కుంటూ వస్తాయని అన్నారు. ఒక ఎమ్మెల్యే,ఎంపీ,ఎమ్మెల్సీ మంత్రి పదవులే కాకుండా స్థానిక సంస్థల్లో పదవులు వాటంత అవే వస్తాయని,రాష్ట్రంలో సుమారు పదివేల ఆయుష్ హాస్పిటల్స్ పని చేస్తున్నాయని . పద్నాలుగు రకాల వ్యాధినిర్ధారణ పరీక్షలు, 105 రకాల మందులను ఉచితంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు.ప్రజలు ఈ సేవలు ఉపయోగించుకోవాల ని కోరారు.వాటి పనితీరును పరిశీలించి ఎప్పటికప్పుడు లోపాల పై అధికారులతో సమీక్షించాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ అంటే ఒక విశిష్టమైన కార్యకర్తలను గొప్ప నాయకులుగా తీర్చిదిద్దే సంస్థని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పని చేస్తే మంచి గుర్తింపు హోదా లభించే అవకాశం మెండుగా ఉన్నాయని దీని ఉదాహరణగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రిగా పదవిని అలంకరించడమే అన్నారు.గతంలో పైడికొండల మాణిక్యాలరావు. ఎమ్మెల్యేగా మంత్రిగా పదవులు చేపట్టడం ఈరోజు పాకా సత్యనారాయణ రాజ్యసభ అభ్యర్థిగా ఖరారు కావడం దీనికి నిదర్శన మన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా రెండోసారి ఎన్నికైన సోము వీర్రాజు ను నియోజకవర్గం కన్వీనర్ ఈతకోట తాతాజీ, రామగాని సత్యనారాయణ,బిజెపి రాష్ట్ర ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ అధ్యక్షులు టి. భోగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, పెదపోలు వీర రాఘవులు, పసుపులేటి రామారావు, కొండపల్లి నగేష్,పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్, చిట్యాల రాంబాబు,రూరల్ మండల అధ్యక్షులు సమయమంతుల కాశీ, పెంటపాడు మండల అధ్యక్షులు దత్తు ప్రసాద్ ఘనంగా సత్కరించారు.రాజ్యసభ అభ్యర్థి పాకాకు సత్కారంబిజెపి రాజ్యసభ సభ్యుడుగా అధిష్టానం ఎంపికచేసిన పాక సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. పాక సత్యనారాయణ మాట్లాడుతూ 45 ఏళ్లుగా సాధారణ కార్యకర్తగా ఉంటూ వివిధ పార్టీ పదవులు అలంకరించిన నన్ను రాజ్యసభకు పంపించిన పార్టీకి రుణపడి ఉంటానన్నారు. ప్రతి కార్యకర్త కూడా పార్టీ కోసం కష్టపడి పని చేస్తే పదవులు వాటి అంతత అవే వస్తాయని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ ప్రతీకార్యకర్త, నాయకుడు తమ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించాలన్నారు. జిల్లా పూర్వ అధ్యక్షులు నార్ని తాతాజీ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కరి ప్రభాకర బాలాజీ,బిజెపి సీనియర్ నాయకులు తమ్మిశెట్టి సత్యనారాయణ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, పెద్దపోలు రాఘవులు,తనబుద్ధి భోగేశ్వరావు, నరిసే సోమేస్వరరావు,పసుపులేటి వెంకటరామారావు,కొండపల్లి నాగేష, రామగాని సత్యనారాయణ గారు. తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీను. పెంటపాడు మండల అధ్యక్షుడు .దత్తు ప్రసాదు గారు.రూరల్‌మండలఅధ్యక్షుడు.సమయంతులకాశి పాల్గొన్నారు

# సింహాచలం దేవస్థానం వద్ద గోడ కూలిన ప్రమాదంలో భక్తుల మృతి బాధాకరం



**జనసేన పార్టీ పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి**

**పాయకరావుపేట :**విశాఖ జిల్లా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ఆలయం వద్ద గోడ కూలిన ప్రమాదంలో భక్తులు మృతి చెందడం చాలా బాధాకరమని జనసేన పార్టీ పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి అన్నారు.భారీ వర్షానికి గోడకూలి ఎనిమిది మంది వరకు భక్తులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు మరి కొంత మందికి గాయాలవ్వడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.ఈ మేరకు బుధవారం ఆయనమృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించటం జరుగుతోందన్నారు.చందనోత్సవం విజయవంతం చేయాలని ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టినా,భారీ వర్షం కురవటంతో దురదృష్టకర సంఘటన చోటు చేసుకోవడం పట్ల ఆయన తీవ్ర విచారు వ్యక్తం చేశారు.

# నిన్న తిరుమల నేడు సింహాచలం

**సింహాచలం:**దేవుడు ఒకడే అని అంటారు. కానీ హిందువులు నమ్మేది దేవుడిలో అనేక రూపాలను. అందుకే అడుగడుగున గుడి ఉంటుంది. అందరిలో గుడి ఉంటుంది అన్నది ఆస్తికులు గాఢంగా నమ్మే విషయాలు. దేవుడి దర్శనం చేసుకోవాలని విశిష్టమైన పండుగల వేళ ఆ దర్శన భాగ్యంతో మరింతగా జీవితాలలో కొత్త వెలుగులు చూడాలని ఆశపడే వారు అంతా ఆలయాలకు వస్తూంటారు.అలా వచ్చే భక్తులకు అక్కడ తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారా అన్నదే అతి పెద్ద ప్రశ్నగా ఉంటోంది. తగిన విధంగా సదుపాయాలను కల్పించకపోవడం నేరమే కాదు మహా ఘోరం. అందుకే వరసగా ఆధ్యాత్మిక కేంద్రాలలో భక్తుల ఆర్తనాదాలు దిక్కులు పిక్కటిల్లేలా వినిపిస్తున్నాయి.భక్తితో దేవుడి ఆలయానికి రావడమే చేసిన పాపమా అని భక్తులు అనుకునే పరిస్థితి వస్తోంది. ప్రతీ ఏటా ఉత్సవాలను నిర్వహించే అధికారులు ప్రభుత్వ పెద్దలకు ఎలా భక్తులను కట్టడి చేయాలి ఎలా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలి అన్నది బాగా తెలిసి ఉండాలి.సింహాచలం చందనోత్సవానికి లక్షల మంది భక్తులు వస్తారని అంచనాలు వేసుకున్నారు. దానికి తగినట్లుగా ఏర్పాట్లు చేశామని అధికారులు చెప్పారు. అయితే తాళం వేసితిమి గొళ్ళెం మరచితిమి అన్నట్లుగా ఆ ఏర్పాట్ల సంగతి అటుంచితే కొత్తగా నిర్మించిన గోడ మృత్యు రూపంలో ప్రాణాలు తీసింది. ఇంతకీ ఈ గోడ ఎపుడు కట్టారు అంటే కొద్ది రోజుల క్రితమే అని అంటున్నారు.
మరి అంత తొందరగా ఎందుకు కట్టారు అన్నది కూడా ప్రశ్నగా ఉంది. ఇక చూస్తే సింహాచలం అప్పన్న స్వామి వారి



చందనోత్సవం కోసం రెండు నెలల ముందు నుంచే సమీక్షలు నిర్వహించారు. ప్రతీ విషయం మీద క్షుణ్ణంగా చర్చించారు. మరి ఆ సమయంలోనే గోడని నిర్మించాలని ప్రతిపాదనలు వస్తే అపుడే నిర్మించి ఉంటే ఇప్పటికి దాని నాణ్యత ఏమిటో తెలిసి ఉండేది కదా అని అంటున్నారు.మరో వైపు చూస్తే ఆలయాలలో కార్యక్రమాలు కానీ నిర్వహణ కానీ ఒంటి చేతులో మీద జరగడం లేదు అన్న విమర్శలు ఉన్నాయి. అధికారులతో పాటు రాజకీయ శక్తులు కూడా ప్రవేశిస్తున్నాయి. అస్మదీయులు తస్మదీయులుగా ప్రతీ పనిలో విడిపోయి వ్యవహారాన్ని సాఫీగా కాకుండా జఠిలం చేస్తున్నారు.దాని వల్లనే అనేక ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయని అంటున్నారు. ఇక చందనోత్సవం కోసం క్యూ లైన్లు ఏర్పాటు చేశామని చెబుతున్న వారు అక్కడ అంతా చీకటిగా ఉందని దానికి వెలుగులు అందించాలన్న ఆలోచన ఎందుకు చేయలేదు అన్న ప్రశ్నలూ వస్తున్నాయి. అదే విధంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నపుడు కొత్తగా నిర్మించిన వాటి విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకోవాలా అన్న ఆలోచనలు చేయలేకపోయారా అన్నది కూడా అంతా అడుగుతున్న పరిస్థితి ఉంది.మొత్తానికి చూస్తే దేవుడి పెళ్ళికి అందరూ పెద్దలే అన్నట్లుగా అందరూ కలసి తలో విధంగా ఆలోచనలు చేయడం వల్లనే అసలైన భక్తులకు ప్రాణ సంకటంగా మారుతోంది అని అంటున్నారు. విశిష్టమైన చందనోత్సవం పెట్టుకుని ఆదరాబాదరాగా గోడ నిర్మాణం ఎందుకు చేయాల్సి వచ్చింది అన్నది కూడా అడుగుతున్నారు. ఒకవేళ నిర్మించినా నాణ్యతను సక్రమంగా చూసుకోవాలి కదా అని అంటున్నారు.ఏది ఏమైనా ఒక్క విషయం మాత్రం స్పష్టమవుతోంది. దేవ దేవుని దర్శనం కోసం పోతే ప్రాణాలు హరీ మంటున్నాయి. దానికి ఉదాహరణ నిన్న తిరుపతిలో తొక్కిసలాట. నేడు సింహాచలంలో చందనోత్సవం వేళ మృత్యు లీల. ఈ మొత్తం పరిణామాలను చూస్తే కనుక ఆలయ అధికారులు ఒకటికి రెండు సార్లు ప్రతీ విషయాన్ని సమీక్షించుకుని కానీ ఉత్సవాలకు సిద్ధపడకూడదు అనిపిస్తోంది. లేకపోతే భక్తుల ప్రాణాలే పోతూ ఉంటాయి. సంఘటనలు జరిగినపుడు వాటి నుంచి గుణపాఠాలు నేర్వకపోతే ఇలాగే ఉంటుందని ఆస్తిక జనులు అంటున్నారు. మరికొందరు ముందుకెళ్ళి దేవాదాయ శాఖను ప్రభుత్వం పరిధి నుంచి ఆధ్యాత్మిక సంస్థలకు పీఠాలకు మఠాలకు అప్పగిచాలని డిమాండ్ చేస్తున్నారు.

## పాక్ "చెత్త పని" మాటలు సమాధానం దాటేసిన అగ్రరాజ్యం



**ఢిల్లీ:** పహల్గాం దాడి అనంతరం భారత్ పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాక్ పై ఇప్పటికే భారత్ దౌత్యపరమైన చర్యలకు ఉపక్రమించింది. ఈ సందర్భంగా ఈ వ్యవహారంపై తాజాగా పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పందించారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు.ఇందులో భాగంగా.. ఉగ్రవాద సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ వంటివి పాకిస్థాన్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏమిటి అని యాంకర్ ప్రశ్నించారు. దీనిపై జవాబిచ్చిన పాక్ రక్షణ మంత్రి ఖవాజా... అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాలపాటు తాము ఈ చెత్త పనులన్నీ చేస్తున్నామని చెప్పారు.ఇదే సమయంలో... ఈ చెత్తపనులు చేయడం పొరపాటయ్యిందనే విషయం తమకు అర్థమైందని.. ఆ పనులవల్లే పాక్ చాలా ఇబ్బందుల్లో పడిందని.. అసలు, సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో తాము చేరకపోయి ఉంటే పాకిస్థాన్ ట్రాక్ రికార్డ్ మరో స్థాయిలో ఉండేదని చెప్పుకొచ్చారు. ఈ సమాధానాలు షాకింగ్ గా మారాయి!ఇలా సుమారు 30 ఏళ్ల పాటు యూకే, అమెరికా కోసం తాము చెత్త పని చేశామని పాక్ రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలపై అగ్రరాజ్యం విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ ను విలేకర్లు ప్రశ్నించారు. అయితే.. ఈ వ్యాఖ్యలపై స్పందించేందుకు ఆమె ఇష్టపడలేదు.. మరోపక్క కాస్త ఆచి తూచి స్పందిస్తూ అసలు సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారు.అవును... అమెరికా కోసం చెత్తపని చేశామని, అదే తమ పాలిట శాపమైందన్నట్లుగా పాక్ చేసిన వ్యాఖ్యలపై యూఎస్ విదేశాంగ శాఖ ప్రతినిధిని ప్రశ్నించగా.. అందుకు ఆమె స్పందిస్తూ... తమ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఇరుదేశాల (పాక్, భారత్) విదేశాంగ మంత్రులతో మాట్లాడతారని.. ఆ ప్రాంత సరిహద్దుల్లో పరిణామాలను తాము ఎప్పటికప్పుడు గమని స్తున్నామని అన్నారు.ఇదే సమయంలో వివిధ దశల్లో ఇరుదేశాలతో తాము టచ్ లో ఉన్నామని.. అన్ని వర్గాలతో కలిసి పనిచేసి, ఓ పరిష్కారం సాధించడానికి ప్రోత్సహిస్తామని.. ఇంతకు మించి తన వద్ద ఈ విషయంలో పేర్కొన్నారు.

# పాక్ కు ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులకు చెక్

**ఢిల్లీ:**నాగరిక సమాజంలో యుద్ధం రూపురేఖలు మారిపోయాయి. ఇప్పటికి కొన్ని దేశాల మధ్య జరిగే బాంబు దాడులు.. వైమానిక దాడులకు మించి వ్యూహాత్మకంగా దెబ్బ తీసే యుద్ధమే మెరుగైనది. ఎందుకంటే.. దాడులతో ప్రాణ నష్టం భారీగా ఉంటుంది. శత్రుదేశానికి సంబంధించిన ప్రాణ నష్టం గురించి మాట్లాడటమా? అని కొందరు అనొచ్చు. కానీ.. ప్రాణం ఎవరికైనా ప్రాణమే. ఏ సమస్యకు హింస పరిష్కారం కాదు. అదే సమయంలో హింసకు భిన్నంగా మైండ్ గేమ్ తో పాటు.. రోటీన్ కు భిన్నమైన వ్యూహాలతో వెళ్లటం ద్వారా శత్రువును అష్టదిగ్బంధనం చేస్తే ఫలితం త్వరగా వస్తుంది.ఇప్పుడు ఆ దిశగానే మోడీ సర్కారు అడుగులు వేస్తుందా? అంటే అవునన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో శత్రుదేశానికి చుక్కలు కనిపించేలా.. ఆ దేశానికి వెళ్లే నదీ ప్రవాహానికి చెక్ చెప్పేలా నిర్ణయం తీసుకోవటం ఒకటిగా చెప్పొచ్చు. నిజానికి ప్రత్యక్ష యుద్ధం చేపట్టిన కొద్ది రోజుల తర్వాత రావాల్సిన ఫలితం



మోడీ సర్కారు తీసుకున్న నిర్ణయంతో యుద్ధానికి ముందే ఫలితాలు వచ్చేలా ఉన్నాయని చెప్పాలి.యుద్ధమే ఆరంభం కాక ముందే ఇంతటి తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్న భారత్.. యుద్ధం అన్నది జరిగితే పరిస్థితులు మరెంత దారుణంగా ఉంటాయన్న భావన పాక్ కు కలిగేలా చేస్తున్నారని చెప్పాలి. తాజాగా మరో కీలక అంశాన్ని మోడీ సర్కారు గుర్తించింది. పాకిస్థాన్ కు ఎగుమతి చేసే ఫార్మా ఉత్పత్తులపై నిషేధాన్ని విధించాలన్న ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. అదే జరిగితే.. పాక్ కు తగిలే ఎదురుదెబ్బ అంతా ఇంతా కాదు.
తాజా పరిణామాల నేపథ్యంలో మన దేశం నుంచి పాక్ కు ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తుల వివరాలను వెంటనే తమకు అందజేయాలని కేంద్ర ఎరువులు.. రసాయన శాఖ పరిధిలోని డీఓపీ (డిపార్టుమెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ తో పాటు వాణిజ్య శాఖకు సంబంధించిన ఎగుమతుల్ని పర్యవేక్షించే ఫార్మెక్సిల్ ను కూడా కోరింది. మన దేశం నుంచి ప్రపంచంలోని 200 దేశాలకు మనం ఫార్మా ఉత్పత్తుల్ని ఎగుమతి చేస్తున్నాం. ఇందులో పాకిస్థాన్ 38వ స్థానంలో ఉంది. మన దేశం నుంచి పాకిస్థాన్ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ ను దిగుమతి చేసుకుంటోంది. ఇప్పుడు భారత్ నుంచి దిగుమతులు ఆగిపోతే.. ఆ దేశంలో ఔషధాల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని చెబుతున్నారు. మోడీ సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## అమెరికాలో భార్య కొడుకును చంపి సూసైడ్ చేసుకున్న టెకీ



**అమెరికా:**సమస్యలు ఉన్నప్పుడు వాటిని ఎదుర్కోవాల్సిందే. పోరాడి గెలవాలే కానీ.. వెన్నుచూపకూడదు. ఇటీవల కాలంలో కొన్ని కుటుంబాల్లో చోటు చేసుకుంటున్న విషాదాలు షాకింగ్ గా ఉంటున్నాయి. అలాంటి ఉదంతమే ఒకటి అమెరికాలోని భారత కుటుంబంలో చోటు చేసుకుంది. కారణం ఏమన్నది బయటకురాలేదు కానీ ఒక భారత టెకీ వ్యాపారవేత్త అమెరికాలో తన కుటుంబ సభ్యుల్ని చంపేసి.. తాను సూసైడ్ చేసుకున్న షాకింగ్ ఉదంతం చోటు చేసుకుంది. అయితే.. ఒక కొడుకు మాత్రం ఈ హింస నుంచి తప్పించుకున్నాడు. ఏప్రిల్ 24న జరిగిన ఈ దారుణ ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది.వాషింగ్టన్ న్యూక్యాజిల్ లో ఈ దారుణ ఉదంతంలోకి వెళితే.. 57 ఏళ్ల హర్షవర్ధన్ ఎస్ కిక్కెరీ తన భార్య 44 ఏళ్ల శ్వేత పన్యం.. వారి 14 ఏళ్ల కొడుకును చంపేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో వారి మరో కొడుకు హర్షవర్ధన్ ఇంట్లో లేకపోవటంతో ప్రాణాలు దక్కించుకున్నాడు. కర్ణాటకలోని మాండ్య జిల్లాకు చెందిన హర్షవర్ధన్ చాలా సంవత్సరాల క్రితమే అమెరికాకు వెళ్లారు.టెకీగా మంచి పేరు ప్రఖ్యాతుల్ని సాధించిన ఆయన.. 2017లో భార్య శ్వేతతో కలిసి భారత్ కు తిరిగి వచ్చారు. మైసూర్ లో హెూలో వరల్డ్ పేరుతో రోబోటిక్ కంపెనీని ప్రారంభించారు. ఆయన సతీమణి శ్వేత సహ వ్యవస్థాపకురాలిగా ఉన్నారు. చాలా తక్కువ సమయంలోనే ఈ కంపెనీ మంచి పాపులార్టీని సొంతం చేసుకుంది. అంతేకాదు.. సరిహద్దు భద్రత కోసం రోబోలను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఒక ఐడియాతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కూడా కలిశారు.అయితే.. కొవిడ్ కారణంగా చోటు చేసుకున్న అనూహ్య పరిణామాలతో కంపెనీని 2022లో మూసేసి అమెరికాకు వెళ్లిపోయారు. రోబోటిక్స్ లో నిపుణుడైన ఆయన గతంలో దిగ్గజ కంపెనీ మైక్రోసాఫ్ట్ లోనూ పని చేశారు. ఇదిలాఉంటే..ఏ కారణం వల్లో కానీ.. భార్య.. ఒక కొడుకును చంపేసి.. తాను ఆత్మహత్య చేసుకున్న వైనాన్ని పోలీసులు గుర్తించారు. వారి పోటోల్ని ప్రైవసీ కారణంగా పోలీసులు బయటకు విడుదల చేయలేదు. ఈ ఉదంతం అమెరికాలోని భారత కమ్యూనిటీల్లో సంచలనంగా మారింది.

# ఈ ఒక్క పాటతో పెళ్లి ఆగిపోయింది అసలేం జరిగిందంటే

**ఢిల్లీ:**ఒక పెళ్లి వేడుకలో ఊహించని ట్విస్ట్ చోటుచేసుకుంది. అంతా సంతోషంగా ఉన్న సమయంలో డీజే ప్లే చేసిన ఒకే ఒక్క పాట పెళ్లిని క్యాన్సిల్ అయ్యేలా చేసింది. ఇంతకీ ఆ పాట ఏమిటి? వరుడు ఎందుకు అంతలా స్పందించాల్సి వచ్చింది ? ఈ షాకింగ్ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం.దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ఒక పెళ్లిలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. డీజే 'చన్నా మేరేయా' అనే భావోద్వేగభరితమైన బాలీవుడ్ పాట ప్లే చేశాడు. దీంతో వరుడు ఒక్కసారిగా పెళ్లి వద్దంటూ క్యాన్సిల్ చేసుకున్నాడు. 'ఏ దిల్ హై ముష్కిల్' సినిమాలోని ఈ పాట అతడికి తన మాజీ ప్రేయసి జ్ఞాపకాలను తీవ్రంగా గుర్తు చేసింది. దీంతో అతడు భావోద్వేగానికి గురయ్యాడు.ఆ పాట వరుడు మనసును తాకి,



అతడి గత ప్రేమను గుర్తు చేసింది. తన భావాలను తట్టుకోలేకపోయిన అతడు అక్కడికక్కడే పెళ్లిని క్యాన్సిల్ చేయాలని నిర్ణయించాడు. దీంతో పెళ్లి బృందం (బారాత్) పెళ్లి కూతురు లేకుండానే వెనుదిరగాల్సి వచ్చింది. బంధువులు ఎంత నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా వరుడు విన లేదు.ఈ ఘటన సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వెంటనే వైరల్ అయింది. ఢిల్లీలో ఎక్కడ జరిగిందో ఖచ్చితమైన ప్రదేశం పేర్కొనప్పటికీ ఈ భావోద్వేగభరితమైన డ్రామా ఆన్‌లైన్‌లో లక్షలాది మంది దృష్టిని ఆకర్షించింది. విచిత్రం ఏంటంటే ఈ సంఘటనపై స్పందించిన వారిలో 'ఏ దిల్ హై ముష్కిల్' సినిమా దర్శకుడు కరణ్ జోహార్ కూడా ఉన్నారు. ఆ సినిమాలో ఓ పాట ఉంది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఆయన కేవలం "హూ" అని రాసుకొచ్చారు. ఈ విషయంపై సోషల్ మీడియా యూజర్లు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఈసారి అక్షయ తృతీయకు రూ.లక్ష షాక్



**హైదరాబాద్ :**మిగిలిన రోజులు ఎలా ఉన్నా అక్షయ తృతీయ రోజు ఒక గ్రాము బంగారం కొన్నా.. ఏడాది మొత్తంలో అంతో ఇంతో బంగారాన్ని కొనేలా చేస్తుందన్న సెంటి మెంట్ ఎక్కువ. అందుకే.. మిగిలిన రోజుల సంగతి ఎలా ఉన్నా.. అక్షయ తృతీయ రోజున బంగారం ధర కాస్త ఎక్కువగా ఉన్నా సరే పసిడిని కొనేందుకు విపరీతమైన ఆసక్తిని చూపుతారు. కొందరైతే ఈ శుభదినాన కొనాల్సిన బంగారు ఆభరణాల కోసం నెలల ముందే ప్లాన్ చేస్తుంటారు. మరి.. ఈసారి ఈ అక్షయ తృతీయ ఎలా ఉంటుంది? అన్నది ప్రశ్నగా మారింది.గత ఏడాది అక్షయ తృతీయ రోజున పది గ్రాముల మేలిమి బంగారం ధర రూ.73,500 ఉంటే.. ఈసారి అది కాస్తా ఏకంగా రూ.99,800కు పెరిగింది. అంటే.. కాస్త చిల్లర్ని పక్కన పెడితే పది గ్రాముల బంగారం రూ.లక్ష చేరింది. ఇలాంటివేళ.. అమ్మకాలు ఎలా ఉంటాయి? అన్నది ప్రశ్నగా మారింది. సాధారణంగా అక్షయ తృతీయ రోజున కచ్చితంగా బంగారాన్ని కొనే వర్గం భారీగా ఉంటుంది. అయితే.. ఈసారి భారీగా పెరిగిన ధర ప్రభావం అమ్మకాల మీద ఖాయంగా ఉంటుందని చెబుతున్నారు.గతంలో మాదిరి బంగారు దుకాణాల్లో హడావుడి కనిపించే అవకాశం ఉండదంటున్నారు. ఒకవేళ కొనుగోలుకు షాపులకు వచ్చినా.. గ్రాము.. రెండు గ్రాముల బంగారం కొనేందుకే ఆసక్తి చూపుతారన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపార వర్గాల అంచనా ప్రకారం దేశ వ్యాప్తంగా ఈ అక్షయ తృతీయకు రూ.16వేల కోట్ల మేర వ్యాపారం జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ మంచిరోజున గతంలో బంగారం కొనే వారు.. ఈసారి అందుకు భిన్నంగా ఆస్తులు కానీ.. ఎలక్ట్రానిక్ వస్తువులు కానీ కొనుగోలు చేసే వీలుందని చెబుతున్నారు. బంగారు పరిశ్రమ వర్గాల అంచనా ప్రకారం ఈ రోజున 12 టన్నులు (టన్ను అంటే వెయ్యి కేజీల) బంగారం అమ్ముడయ్యే అవకాశం ఉందంటున్నారు. మరేం జరుగుతుందో చూడాలి.

## పాకిస్థాన్ లో టర్కీ విమానాలు తెరపైకి కీలక నివేదికలు



**ఢిల్లీ:** ఏప్రిల్ 22న జమూకశ్మీర్ లోని పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్ – పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావారణ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఇప్పటికే పాకిస్థాన్ కు దౌత్యపరమైన షాకులు ఇచ్చిన భారత్.. ఏ క్షణమైనా సైనిక చర్యకు ఉపక్రమించే అవకాశం ఉందని ఇస్లామాబాద్ వణుకుతుందని అంటున్నారు.మరోపక్క అమెరికా, ఫ్రాన్స్, రష్యా, యూకే, జపాన్, యూఏఈ, ఇజ్రాయెల్ సహా ప్రపంచ శక్తులు వేగంగా, నిస్సందేహంగా ఈ ఉగ్రదాడిని ఖండించాయి. మరోపక్క ఉగ్రవాదంపై పోరాడే విషయంలో భారత్ కు సహకరించే విషయంలో సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో పాక్ కూడా ప్రయత్నాలు ముమ్మరం చేసింది.ఈ క్రమంలో ఇప్పటికే చైనా మద్దతు సంపాదించింది పాకిస్థాన్. అయితే అమెరికాతో సుంకాల యుద్ధం జరుగుతున్న వేళ.. చైనాకు భారత్ అవసరం చాలా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో.. పాక్ కు ఆ దేశ సహకారం ఎంతమేరకు ఉంటుందనేది చర్చనీయాంశమైన అంశమే. మరోపక్క టర్కీ కూడా పాక్ కు మద్దతు ప్రకటించిందని తెలుస్తోంది.అవును... కీలక దేశాల నుంచి దౌత్య సహాయం పొందడానికి పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని తెలుస్తోంది. దీంతో.. ఆ దేశంలో భయాందోళనలు నెలకొన్నాయని అంటు న్నారు. ప్రస్తుతానికి చైనా మద్దతు ఇచ్చినప్పటికీ.. అది ఎంత దూరం అనేది ప్రశ్నార్థకమే.

## పాక్ నటికి పానీ బాటిల్స్ గిఫ్ట్ భారత ఫ్యాన్స్



**ఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఆ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం పక్కాగా ఉందని బలంగా నమ్ముతున్న భారత్.. దౌత్యపరమైన చర్యలు తీసుకుని ఇప్పటికే షాకిచ్చింది. త్వరలో సైనిక చర్యలు ఉండే అవకాశం ఉందనే చర్చలు జరుగుతున్నాయి.మరోపక్క.. సీమాంతర ఉగ్రవాదం, దాని సూత్రధారులపై చర్యలు ఎప్పుడు, ఎలా తీసుకోవాలన్న విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు మోడీ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది. పాకిస్థాన్ నటికి భారత్ ఫ్యాన్ వాటర్ బాటిల్స్ గిఫ్ట్ పంపినట్లు వీడియో హల్ చల్ చేస్తోంది.అవును... పహల్గాం దాడి అనంతరం భారత్ దౌత్యపరమైన చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా... సింధూ నదీ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చే స్తున్నట్లు ప్రకటించింది. దీంతో.. త్వరలో పాక్ ఎడారి కాబోతుందనే విశ్లేషణలు మొదలయ్యాయి. దీంతో.. పాకిస్థాన్ లోని నటికి భారత్ ఫ్యాన్స్ వాటర్ బాటిల్స్ గిఫ్ట్ పంపుతున్నారు!ఇందులో భాగంగా... పాకిస్థాన్ నటి హనియా అమీర్ కు భారత అభిమానులు వాటర్ బాటిళ్లు పంపినట్లుగా ఉన్న ఓ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఆ బాక్స్ పై... హనియా అమిరీ, రావల్పిండి, పంజాబ్, పాకిస్థాన్ అని "టు" అడ్రస్ ఉండగా... ఫ్రమ్ అడ్రస్ లో ఇండియా అని రాసి ఉంది.

## ఏపీ మద్యం స్కాం రూ.3,200 కోట్లు పైనే



**అమరావతి:**ఏపీ మద్యం స్కాంలో కమీషన్ల కింద పోగేసిన మొత్తం భారీగా ఉందని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు గుర్తించారని చెబుతున్నారు. తొలుత అంచనా వేసినట్లు రూ. 3,200 కన్నా ఎక్కువగానే మద్యం దందా నడిపినట్లు సిట్ ఆధారాలు సేకరించిందని ప్రచారం జరుగుతోంది. కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి అరెస్టు, ఆ తర్వాత విచారణలో మద్యం స్కాంలో కమీషన్ పై సిట్ అధికారులు పక్కా లెక్కలు సేకరించిందని ప్రచారం జరుగుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి మద్యం స్కాంపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే. తొలుత సీఐడీ అధికారులతో విచారణ జరిపించిన ప్రభుత్వం.. కేసులో పెద్దల హస్తం ఉందని బయటపడటంతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ఆరుగురు సీనియర్ పోలీసు అధికారులు ఈ కేసు దర్యాప్తును పర్యవేక్షిస్తున్నట్లు చెబుతున్నారు.2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఏడాది అక్టోబరులో నూతన మద్యం పాలసీని అమలులోకి తీసుకువచ్చారు. అప్పటి నుంచి కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చేవరకు ప్రభుత్వమే మద్యం షాపులను నిర్వహించింది. అయితే ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అంతకు ముందు ఉన్న బ్రాండ్లను కాకుండా అప్పటి ప్రభుత్వ పెద్దలకు కమీషన్లు ఇచ్చే కంపెనీలకే ఆర్డర్లు ఇచ్చారని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది.

## పీఓకే విషయంలో భారత్ కు బ్రిటీష్ ఎంపీ ఆసక్తికర సూచన



**ఢిల్లీ :**పహల్గాం ఉగ్రదాడి భారత్ లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని వ్యతిరేకించే దేశాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో యూఎస్, యూకే, ఇజ్రాయెల్, రష్యా, ఫ్రాన్స్ మొదలైన దేశాల నుంచి భారత్ కు మద్దతు లభించిన పరిస్థితి. ఈ సమయంలో భారత సంతతికి చెందిన బ్రిటీష్ ఎంపీ ఒకరు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అవును... తాజాగా పహాల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈ వ్యవహారంపై భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ స్పందించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి సూచించారు. ఇందులో భాగంగా... కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్ ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు.ఇదే సమయంలో.. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండటానికి.. ఈ సారి భారత్ ఇచ్చే జవాబు కఠినంగా ఉండాలని మేఘనాథ్ కోరారు! ఈ నేపథ్యంలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎప్పటికీ భారత్ లో భాగమే అని మేఘనాథ్ నొక్కి చెప్పారు.

# అశోక్ ఖేమ్కా రిటైర్మెంట్ నేడే 34 ఏళ్ల సర్వీసులో 57సార్లు బదిలీలు

**హర్యానా:**నీతిగా.. నిజాయితీగా.. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగ కుండా.. ఉన్నతాధికారులు పక్షపాతంగా వ్యవహరించమన్నా.. నో అంటే నో చెప్పే ఉన్నతాధికారులు కొందరు ఉంటారు. అయితే.. వీరిలో కొందరు తమ సర్వీసులో ఏదో ఒక చోట కాస్తంత రాజీ పడతారు. అందుకు భిన్నంగా తనకు నచ్చని ఏకైక పదం 'రాజీ' పడటం అన్నట్లుగా వ్యవహరిస్తారు సీనియర్ ఐఏఎస్ అధికారి అశోక్ ఖేమ్కా. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా.. ఆయనకు మాత్రం ఎలాంటి న్యాయం జరగలేద న్న ట్లుగా ఆయన సర్వీసును చూస్తే అర్థమవ ుతు ంది.ముక్కుసూటిగా ఉండే ఈ ఐఏఎస్ అధికారి రిటైర్ అవుతున్నారు. సర్వీసులో అత్యధిక సార్లు బదిలీ అయిన ఆఫీసర్ గా ఆయనకున్న ట్రాక్ రికార్డు మరెవరికీ ఉండదనే చెప్పాలి. హర్యానా రవాణా శాఖ విభాగం అదనపు ప్రధాన కార్యదర్శి హొదాలో ఆయన (ఏప్రిల్ 30న) పదవీ విరమణ . 1991 సివిల్స్ బ్యాచ్ అయిన ఆయన.. తన 34 ఏళ్ల కెరీర్ లో 57 సార్లు బదిలీ అయ్యారు. ఆయన జరిగిన ట్రాన్సఫర్లను చూస్తే.. ప్రతి ఆర్నెల్లకు ఒక బదిలీ వేటు ఆయన సర్వీసులో కనిపిస్తుంది.బెంగాలీ అయిన అశోక్ ఖేమ్కా.. పశ్చిమబెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్ కతాలో 1965లో జన్మించారు. ఐఐటీ



ఖరగ్ పుర్ నుంచి 1988లో సీఎస్ఈలో బీటెక్ పూర్తి చేసి.. టాటా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ కంప్యూటర్స్ లో పీహెచ్ డీ పూర్తి చేశారు. అంతేకాదు ఎంబీఏ.. ఎల్ఎల్ బీ డిగ్రీల్ని సాధించారు. హర్యానా కేడర్కు చెందిన ఈ ఐఏఎస్ అధికారి 2012లో రాబర్ట్ వాద్రాకు సంబంధించిన గురుగ్రామ్ భూ ఒప్పందం మ్యుటేషన్ రద్దుతో జాతీయ స్థాయిలో ఈయన పేరు మారుమోగింది.దాదాపు పదేళ్ల క్రితం హర్యానా రవానా శాఖ కమిషన్ గా బాధ్యతలు చేపట్టిన ఆయన.. నాలుగు నెలలకే బదిలీ వేటు పడింది. ఆసక్తికరమైన అంశం ఏమంటే రిటైర్మెంట్ వేళ అదే పోస్టు చేపట్టి రిటైర్ కావటం. సాధా రణంగా సీనియర్ అధికారులు తాము చేసిన పోస్టుకు మించి.. మరింత అత్యున్నత పోస్టుల్ని చేపడుతుంటారు.కానీ.. ఖేమ్కా నిజాయితీ.. ముక్కుసూటితనం ఆయనకు ఇబ్బందిగా మారి ంది.రెండేళ్ల క్రితం హర్యానా ప్రభుత్వానికి ఆయన రాసిన లేఖ అప్పట్లో సంచలనంగా మారింది. అవినీతిని నిర్మూలించేందుకు తనకు స్టేట్ విజిలెన్స్ విభాగం అధిపతిగా బాధ్యతలు అప్పగి ంచాలని కోరారు. కానీ.. అందుకు అక్కడి ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదు. తాను కెరీర్ చరమాంకంలో ఉన్నానని.. అవినీతిని చూసినప్పుడు తన మనసు తల్లడిల్లుతుందని.. అందుకే సదరు విభాగంలో తాను సేవలు అందించాలని భావిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఆ సమయంలో ఆయన హర్యానా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖకు అదనపు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించేవారు. లేఖ నేపథ్యంలో ఆయన్ను ఆర్కైవ్స్ శాఖకు బదిలీ చేశారు. తన కెరీర్ లో అత్యధిక భాగం అప్రాధాన్య శాఖల్లో పని చేసిన ఖేమ్కా. తన ఆర్కైవ్స్ శాఖలో నాలుగుసార్లు పని చేయటం గమనార్హం.

# విశాఖ 'చర్చ్'లో మిస్టరీ మరణాలు అసలేం జరిగింది



**విశాఖ:**విశాఖ నగరంలోని ఓ చర్చిలో బాలిక మృతి మిస్టరీగా మారింది. బాలిక మరణించిన వెంటనే ఆమె తల్లి, అమ్మమ్మ ఆత్మహత్య చేసుకోవడం సంచలనంగా మారింది. వరుసగా ముగ్గురు మరణించడంతో 'చర్చ్'లో ఏం జరిగిందని పోలీసులు ఆరా తీస్తున్నారు. తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఈ సంఘటనతో మృతుల బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు బాలిక మరణానికి కారణమేంటి? బాలిక మరణిస్తే.. తల్లి, అమ్మమ్మ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నా రనేది సస్పెన్స్ గా మారింది.విద్య, వైద్య రంగాల్లో ప్రపంచం ఎంతగా పురోగతి సాధిస్తున్నా, కొందరు మూఢనమ్మకాలను మాత్రం వదలడం లేదని విశాఖ ఘటన తెలియజేస్తోందని అంటున్నారు. జబ్బు చేస్తే డాక్టర్ల వద్దకు వెళ్లాల్సిన వారు తాయెత్తులు కట్టించుకోవడమో.. చర్చ్, మసీదుల్లో ప్రార్థనలు చేస్తే తగ్గిపోతుందనే భ్రమలోనే గడిపేస్తున్నారని అంటున్నారు. ఈ విధంగానే విశాఖలో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాలికను ప్రార్థన నిమిత్తం చర్చ్ కు తీసుకువచ్చారని చెబుతున్నారు. ఏమైందో కానీ ఆ బాలిక మరణించగా, ఆ వెంటనే తల్లి, అమ్మమ్మ కూడా ప్రాణాలు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటనపై బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విజయనగరం జిల్లా డెంకాడకు చెందిన 11 ఏళ్ల బాలిక విశాఖలోని జ్ఞానాపురం చర్చిలో బలిపీటం దగ్గర మృతి చెందిందని బంధువులు చెబుతున్నారు. ఆ చిన్నారికి గాలి సోకిందనే కారణంతో తల్లి, అమ్మమ్మ కలిసి చర్చికి తీసుకువచ్చారని అంటున్నారు. ఐతే బాలిక ముఖానికి చున్నీ చుట్టి, నోట్లో గుడ్డలు కుక్కిన స్థితిలో మృతదేహం లభించడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో విషయం పోలీసుల వద్దకు వెళ్లడంతో వారు బాలిక తల్లి, అమ్మమ్మను పిలిచి ప్రశ్నించారు. ఈ సమయంలో మీడియా కూడా బాలిక మృతి మిస్టరీపై ప్రశ్నించినా ఆ ఇద్దరు నోరు విప్పలేదు.ఇది జరిగిన రెండు రోజులకే బాలిక తల్లి, అమ్మమ్మ కొద్దిగా నీళ్లున్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల విచారణకు భయపడి వారు ఆత్మహత్య చేసుకున్నారా? లేక బాలిక మృతి మిస్టరీ వీడుతుందని భయంతో వేరెవరైనా వారిని ఏమైనా చేశారా? అనేది అనుమానిస్తున్నారు. చర్చిలో ఏదో జరిగిందని.. అందుకే బాలిక మరణించిందని కొందరు అంటుండగా, బాలికను అదుపు చేసే ఉద్దేశంతో నోట్లో గుడ్డలు కుక్కి ఉంటారని ఈ క్రమంలో ఊపిరాడక బాలిక మరణించి ఉంటుందని మరికొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హఠాత్తుగా మరణించడంపై స్థానికంగా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# ఫోకస్ అంతా పాక్ టీబీజేపీ రథసారధి ఇప్పట్లో తేలదంతే

**హైదరాబాద్** :కీలక నిర్ణయాల్ని తీసుకోవాల్సి వచ్చినప్పుడు..బోలెడన్ని అంశాల్ని పరిగణలోకి తీసుకోవాలి. అయితే.. దానికి ఒక లెక్క ఉంటుందన్న విషయాన్ని పార్టీ అధినాయకత్వాలు మర్చిపోతుంటాయి. తెలంగాణ బీజేపీ నూతన రథసారధి విషయంలో సాగుతున్న జాగు.. ఆ పార్టీ నేతలకు.. క్యాడర్ కు చిరాకు తెప్పించేలా మారింది. తెలంగాణ బీజేపీకి నూతన సారధి ఏర్పాటు అవసరం. ఈ విషయంలో అధినాయకత్వం సైతం సానుకూలంగా ఉంది. అయితే.. తమ లెక్కలకు సూట్ అయ్యే నేతను ఎంపిక విషయంలో మల్లగుల్లాలు పడుతున్న పరిస్థితి.ఇదిగో ఎంపిక పూర్తైంది.. ప్రకటనే మిగిలి ఉందని చెబుతున్నప్పటికీ.. క్యాలెండర్ లో తేదీలు మారుతున్నాయే తప్పించి.. కొత్త సారధి ఎవరన్న ప్రకటన మాత్రం వెల్లడి కాని పరిస్థితి. పహల్గాం పరిణామాల నేపథ్యంలో.. కొత్త సారధి ఎంపిక మరింత ఆలస్యమవుతుందని చెబుతున్నారు. నిజానికి ఒక్క తెలంగాణనే కాదు. ఏపీతో పాటు మరికొన్ని రాష్ట్రాల సారధులు.. చివరకు జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కూడా జరగాల్సి ఉంది.అయితే.. ఉగ్రదాడి నేపథ్యంలో



ఈ అంశాల మీద పార్టీ అగ్రనాయకత్వం ఫోకస్ చేసే పరిస్థితి లేదంటున్నారు. ఇప్పుడు వారి ఫోకస్ మొత్తం పాకిస్థాన్ మీదనే ఉందని చెప్పాలి. సరైన రీతిలో దాయాదికి బుద్ధి చెప్పాలన్న అంశం మీదనే పార్టీ చూపంతా ఉందని చెప్పాలి. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పరిస్థితులు మొత్తం మారిపోవటమే కాదు.. ప్రాధాన్యతల్లోనూ మార్పు కొట్టొచ్చినట్లుగా మారిపోయింది.సమస్య ఏమంటే.. టీబీజేపీ సారధి ఎంపిక ఆలస్యమయ్యే కొద్దీ.. కొత్తగా ఎన్నికయ్యే వారికి సవాళ్లు భారీగా ఎదురవుతాయని చెబుతున్నారు. దీనికి కారణం.. స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొచ్చిన తరుణంలో.. ఉగ్రదాడి అం శాలు ఒక కొలిక్కి వచ్చి.. సారధిని ఎంపిక చేసిన వెంటనే.. ఎన్నికలు ముందుకు వస్తే .. కొత్త సారధికి తిప్పలు తప్పవని చెప్పాలి. ఇదొక ఇబ్బంది అయితే.. గడిచిన కొద్దిరోజులుగా ఎలాంటికార్యక్రమాల్ని పార్టీ నిర్వహించలేదు.కొత్త నాయకత్వం కొలువు తీరిన తర్వాత పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాల మీద ఫోకస్ పెట్టాలన్నట్లుగా నాయకులు ఉన్నారు. దీంతో నియామక ప్రకటన వెలువడి.. పార్టీ నేతలంతా కలిసి కార్య క్రమాలు చేపట్టేందుకు మరింత సమయం పడుతుంది. అదే జరిగితే.. స్థానిక ఎన్నికల్లో బీజేపీ తన ప్రభావాన్ని పెద్దగా చూప లేదన్న ప్రచారం సాగుతోంది. పార్టీ నూతన సారధిని ఎంపిక చేసే విషయంలో జరుగుతున్న ఆలస్యం.. పార్టీ క్యాడర్ లోనూ నిరాశను నింపుతోందని చెబుతున్నారు. అన్ని విషయాలకు కా కున్నా కొన్ని అంశాల విషయంలో అయినా.. మెరుపు వేగ ంతో నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పక తప్పదు.

# తెలంగాణాకు కూల్ న్యూస్ రెండ్రోజుల పాటు వర్షాలు



**హైదరాబాద్** :తెలంగాణ రాష్ట్రంలో నిన్నటి వరకు ఉక్కపోతతో అల్లాడిన జనం ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు తెల్లవారుజామున పలు జిల్లాలలో వర్షం కురిసింది. ఇక తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ చల్లని కబురు తీసుకువచ్చింది. రాష్ట్రంలో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.నేడు, రేపు వర్షాలునేడు, రేపు రాష్ట్రంలో అనేక జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ములుగు, యాదాద్రి భువనగిరి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, సూర్యాపేట, మహబూబాబాద్, నల్గొండ, జనగామ, వరంగల్, హనుమకొండ జిల్లాలలో అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.ఇక రేపు కూడా పైన పేర్కొన్న జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపు పైన పేర్కొన్న ప్రాంతాలతో పాటు మరికొన్ని ప్రాంతాలలో కూడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.ఇక రానున్న రెండు రోజులలో వాతావరణంలో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.రైతాంగం జాగ్రత్త

బలమైన గాలులతో కూడిన వర్షాలు ఉన్న నేపథ్యంలో రైతాంగం నష్ట నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. ముఖ్యంగా ఉద్యాన పంటలు అయిన మామిడి సాగు చేసే రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇక వర్షాలు లేకుండా ఉన్న జిల్లాలలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. ఎండలు మండే,

ఈదురు గాలులు వీచే సమయంలో బయట తిరగడం మంచిది కాదని సూచించింది.ఉత్తర తెలంగాణ జిల్లాలలో ఎండ వేడి ఎక్కువగా ఉందని, వడదెబ్బకు గురి కాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాలైన మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమరం భీం, ఆసిఫాబాద్ జిల్లాలలో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని సూచించింది.

# సింహాచలం ఘటన కోటి పరిహారం డిమాండ్

### హోంమంత్రి వంగలపూడి అనిత ఏమన్నారంటే

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడకూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనతో పలువురి కుటుంబాలలో విషాదం చోటుచేసుకుంది. సింహాచలంలో భారీ వర్షం కురవడంతో బస్టాండు నుండి వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద 300 రూపాయల టికెట్ క్యూ లైన్ పైన గోడకూలి పడిన ఘటనలో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు మృతి చెందారు.బాధిత కుటుంబాలను పరామర్శించిన హోం మంత్రి అనితఈ దుర్ఘటన మృతుల్లో విశాఖ నగరానికి చెందిన ఒక కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నారు. మరొకరు విశాఖ జిల్లా అడవివరంకు చెందినవారు కాగా, ఇద్దరు తూర్పు గోదావరి జిల్లా మాచవరానికి చెందిన వారు. ప్రస్తుతం వీరి మృతదేహాలకు పోస్ట్ మార్టం జరుగుతుంది. ప్రస్తుతం కేజీహెచ్ ఆస్పత్రి వద్ద బాధితుల రోదనలు మిన్ను ముడుతున్నాయి. ఇక కేజీహెచ్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాలను హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత



పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వంగలపూడి అనిత బాధిత కుటుంబాలు కోటి రూపాయల నష్టపరిహారం అడుగుతు న్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా జిల్లాలలోని ఎమ్మెల్యేలందరూ బాధ్యత తీసుకుంటామని వంగలపూడి అనిత తెలిపారు.ప్రభుత్వ పరిహారం గురించి చెప్పిన వంగలపూడి అనితమృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 25 లక్షల రూపాయల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిందని వంగలపూడి అనిత పేర్కొన్నారు. అంతేకాకుండా పిల్లలను ప్రభుత్వపరంగా చదివిస్తామని కూడా ఆమె తెలిపారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బాధిత కుటుంబాలకు అప్పగిస్తామని పేర్కొన్నారు.నివేదిక ఇవ్వాలని ఆదేశం.. వారిపై క్రిమినల్ కేసులుసింహాచలం అప్పన్న సన్నిధిలో గోడ కూలిన ఘటన పైన దర్యాప్తు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందని, 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని హోం మంత్రి తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత, నిర్లక్ష్యం వహించిన అధికారుల పైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా హెచ్చరించారు.

## ఇద్దరు ఇండియన్స్ అరెస్ట్ విద్యార్థి వీసాపై యూఎస్ వెళ్లి ఇదేం పని



**అమెరికా:**విద్యార్థి వీసాపై అమెరికాకు వచ్చిన ఇద్దరు భారతీయ విద్యార్థులను అధికారులు అరెస్ట్ చేశారు. వీరిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఇద్దరు యువకులు, వృద్ధు లను లక్ష్యంగా చేసుకొని డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడు తుండటంతో వా రిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసిన ట్లు అధికారులు పేర్కొన్నారు. అవును... విద్యార్థి వీసాపై అమెరికా వెళ్లి అక్కడ వృద్ధులను బెదిరుస్తున్న ఇద్దరు భారతీయ విద్యార్థులను అమెరికా అధికారులు అరెస్ట్ చేశారు. నిందితులను మహ్మదిల్హామ్ వహోరా, హజియాలి వహోరాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వీరి వయసు 24 ఏళ్లుగా చెబుతున్నారు. ఈ ఇద్దరూ చికాగోలోని ఈస్ట్-వెస్ట్ యూనివర్శిటీలో చదువుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ విషయాలపై స్పందించిన అధికారులు... అక్టోబర్ 2024న ఓ వృద్ధుడు తనకు స్కామర్ల నుంచి ఫోన్ వచ్చిందని పోలీసులను ఆశ్రయించాడని.. స్కామర్లు తమను ప్రభుత్వ ఏజెంట్లుగా చెప్పుకొని ఓ కేసు విషయంలో డబ్బులు ఇవ్వాలని బెదిరించారని.. దీంతో, క్రిప్టోకరెన్సీ ఏటీఎం ద్వారా బంగారం కొనుగోలు చేసి వారికి ఇచ్చానని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ ఫిర్యా దుపై దర్యాప్తు చేస్తున్న అధికారులు తాజాగా నింధితులను అదుపులోకి తీసుకుని విచారించగా... గతంలోనూ వీరు ఇదే విధంగా పలువురు వృద్ధులను మోసం చేసినట్లు తేలిందని అంటున్నారు. ఇటువంటి మోసాలపై సూచించారు.

# పాక్ కు అప్పు కూడా పుట్టనివ్వకుండా



**ఢిల్లీ:**పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఇప్పటికే పాక్ కు వరుసగా షాకుల మీద షాకు లు ఇస్తుంది భారత్. ఇందులో భాగంగా.. ఇప్ప టికే సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు రూపంలో భారీ షాకిచ్చింది. మరోపక్క పాకిస్థాన్ తో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని నిలిపేసి ంది.ఇదే సమయంలో... పాకిస్థాన్ విమానయాన సంస్థలకు తమ గగనతలాన్ని మూసివేయాలని.. ఆ దేశ నౌకలు భారత్ పోర్టుల్లోకి వచ్చేందుకు నిషేధం విధించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా పాక్ ను దౌపాక్షికంగా ఉక్కిరి బిక్కిరి చేస్తున్న భారత్... ఆ దేశానికి వచ్చే అప్పులు కూడా రానివ్వకుండా చేయాలని ఫిక్సయినట్లు తెలుస్తోంది.అవును... పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ను భారత్ అష్టదిగ్భందనం చేస్తుంది. ఇందులో భాగంగా తాజాగా పాకిస్థాన్ కు అప్పు ఇవ్వొద్దని.. ఆ దేశానికి నిధులు ఇస్తే వాటిని ఉగ్రవాదాన్ని పెంచి పోషించడానికి ఉపయోగిస్తుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐ.ఎం.ఎఫ్.)కు భారత్ సూచించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి పాకిస్థాన్ కు ఇప్పటికే 1.3 బిలియన్ డాలర్ల అంతర్జాతీయ ద్రవ్య నిధి రుణాన్ని ప్రతిపాదనలు ఉన్నాయి. దీనిపై ఐ.ఎం.ఎఫ్. బోర్డు మే 9న చర్చించనుంది. మరోపక్క గతేడాదిలో ప్రకటించిన పాకిస్థాన్ కు 7 బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ విషయాన్ని సమీక్షించాలని భారత్ కోరింది.ఇదే సమయంలో.. ఈ విషయాలపై భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్.. భద్రతామండలి నాన్ పర్మినెంట్ మెంబర్స్ తో చర్చలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా... పాకిస్థాన్ కు అంతర్జాతీయ ద్రవ్య నిధి రుణాన్ని ఇవ్వొద్దని.. ఇప్పటికే ప్రకటించిన 7 బిలియన్ డాలర్ల ప్యాకేజీని సమీక్షించాలని కోరనున్నారు.ఈ విధంగా పహల్గాం ఉగ్రదాడి అనంతరం ప్రతీకారంతో రగిలిపోతున్న భారత్... పాక్ ను ఆర్థికంగా మరింత ఇబ్బందిపెట్టే ప్రయత్నాల్ని ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగానే పాక్ కు ఐ.ఎం.ఎఫ్. నుంచి అప్పు పుట్టకుండా ప్రయత్నిస్తుంది.

# భారత్ నుంచి 786.. పాకిస్తాన్ నుంచి 1376



**ఢిల్లీ:**పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత ఇండియా బాగా సీరియస్ అయింది. దానిలో భాగంగా ఇక్కడ రకరకాల వీసా లతో ఉన్న పాకిస్తాన్ సిటిజన్లందరూ ఒక నిర్దిష్ట గడువులోపు వాళ్ల దేశానికి తిరిగి వెళ్లిపోవాలని ఆర్డర్ వేసింది. దీంతో పాకిస్తాన్ నుంచి వచ్చినోళ్లంతా ఇండి యాను వదిలిపోతుంటే... అక్కడ ఉన్న మనోళ్లంతా తిరిగొచ్చేస్తున్నారు.అధికారులు చెప్పిన ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి 29 మధ్యలో పంజాబ్లో ఉండే అటారీ-వాఘా బోర్డర్ గుండా 786 మంది పాకిస్తాన్ వాళ్లు కార్లలో వాళ్ల ఊళ్లకు పోయారు. అదే టైంలో అక్కడి నుంచి 1,376 మంది మనోళ్లు ఇండియాకి తిరిగొచ్చేశారు.ఇండియాలో ఉంటున్న పాకిస్తాన్ వాళ్లంతా ఏప్రిల్ 26 లోపల దేశం వదిలిపోవాలని మొన్ననే కేంద్రం ఆర్డర్ పాస్ చేసింది. మెడికల్ వీసాతో వచ్చిన వాళ్లకి మాత్రం ఈ నెల 29 వరకు టైమ్ ఇచ్చింది. బిజినెస్, టూరిస్ట్, స్టూడెంట్ ఇలాంటి 12 రకాల వీసాలు ఉన్నోళ్లంతా ఏప్రిల్ 27 నాటికి పోవాలని గట్టిగా చెప్పింది. దీనితో చాలా ఏళ్లుగా ఇండియాలో ఉంటున్న పాకిస్తాన్ వాళ్లు వాళ్ల ఫ్యామిలీలను వదిలి సొంతూళ్లకు తిరిగి వెళ్తుండటంతో బోర్డర్ దగ్గర చాలా ఎమోషనల్గా ఉంది సీన్. 29తో భారత ప్రభుత్వం వాళ్లకిచ్చిన టైమ్ అయిపో యింది. దానిలో భాగంగానే సార్క్ వీసా స్కీమ్ ద్వారా ఇండియా తిరుగుతున్న పాకిస్తాన్ వాళ్లని 48 గంటల్లో తిరిగి వాళ్ల దేశానికి పోవాలని మన ప్రభుత్వం కోరింది.

# పాక్ జెండాలతో రాజాసింగ్ సంచలనం



**హైదరాబాద్** :రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ స్థాయిలోనూ పరిచయం చేయాల్సిన అవసరం లేని బీజేపీ నేత కం గోషామహల్ ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు రాజాసింగ్. తరచూ ఏదో ఒక సంచలనంతో ఆయన వార్తల్లో నిలుస్తుంటారు. ఇటీవల పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రదాడి.. తదనంతర పరిణామాల నేపథ్యంలో ఆయన వినూత్న నిరసనకు తెర తీశారు. తన పార్టీ కార్యాలయం ఎంట్రన్స్ లో పాకిస్థాన్ జాతీయ జెండాల్ని నేలకు అతికించారు.అక్కడే తన పార్టీ ఆఫీసుకు వచ్చే సందర్శకుల పాదరక్షల్ని అక్కడ ఉంచేలా చేయటంతో పాటు.. పాక్ జెండా మీద నుంచి నడిచేలా చేశారు. దీనిపై స్థానిక పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను ఏర్పాటు చేసినవి పాకిస్తాన్ జెండాలని.. వేరేవి కాదని ఆయన పేర్కొన్నారు. కావాలంటే గూగుల్ లో చెక్ చేసి చూడాలని కోరారు. అయినప్పటికీ పోలీసులు మాత్రం ఆ జెండాల్ని తొలగించారు.ఈ వ్యవహారంపై రాజాసింగ్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పాకిస్థానోళ్లు.. భారత జాతీయ జెండాలను నేలమీద పరిచి.. వాటి మీద నుంచి నడుస్తున్నారని.. అలాంటప్పుడు తాము పాక్ జాతీయ జెండాల మీద ఎందుకు నడవకూడదు? అంటూ ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ పోలీసులు పాక్ జెండాను.. ఇతర జెండా మధ్య తేడా గుర్తించలేని కన్ఫ్యూజన్ లో ఉన్నట్లుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంతో రాజాసింగ్ ఆఫీసు వద్ద ఉద్రిక్త వాతావరణ నెలకొంది.

## జైలు నుంచి విడుదలైన క్షణం నుంచే మొదలుపెట్టిన మాధవ్



**అమరావతి:**మళ్లీ వార్తల్లోకి వచ్చారు మాజీ ఎంపీ.. వైసీపీ నేత గోరంట్ల మాధవ్. ఇప్పటివరకు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న ఆయనకు బెయిల్ రావటంతో జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన క్షణం నుంచే నోటికి పని చెప్పటం షురూ చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ పై దాడి కేసులో అరెస్టు కావటం.. రిమాండ్ ఖైదీగా మాధవ్ జైల్లో ఉండటం తెలిసిందే.ఇదిలా ఉండగా.. ఆయనకు తాజాగా బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జైలు నుంచి విడుదలైన గోరంట్ల మాధవ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హత్యా రాజకీయాలు.. అక్రమ అరెస్టులు.. వైసీపీ నేతలను.. వైసీపీ శ్రేణుల పిక్క మీద వెంట్రుక కూడా పెరకలేరని మండిపడ్డారు. తరచూ నోటికి పని చెప్పే నేతగా పేరున్న గోరంట్లలో కించిత్ కూడా మార్పు రాలేదన్న విషయం.. ఆయన భాషలోనే అర్థమవుతుందని చెప్పాలి.రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా.. వైసీపీ ఓడేది లేదని.. అదే సమయంలో కూటమి గెలిచేది ఉండదన్న గోరంట్ల.. ప్రతి రోజు ఒక రాజ కీయ హత్య.. ఒక అక్రమ అరెస్టుతో రాష్ట్రాన్ని ఉక్కు పిడికిళ్లతో పేర్కొన్నారు.

## తెలంగాణ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు

**హైదరాబాద్ :**తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు తమ మార్కులను తెలంగాణ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. ఈ ఏడాది మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగిన ఎస్ఎస్‌సీ పరీక్షలకు సుమారు 5,09,403 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,58,895 మంది బాలురు, 2,50,508 మంది బాలికలు ఉన్నారు.ఈ ఏడాది 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైందని అధికారులు ప్రకటించారు. గురుకులాల్లో 98.7 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. ఆశ్రమ పాఠశాలల్లో 95 శాతం మంది ఉత్తీర్ణులైనట్టు వెల్లడించారు. అలానే ప్రైవేటు పాఠశాలల్లో 94.12 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు స్పష్టం చేశారు. మొత్తంగా.. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు వివరించారు.ఇక గతంలో ఎన్నడూ లేని విధంగా 98.7% ఉత్తీర్ణత నమోదవ్వడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేట్ కంటే ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు కావడం మంచి విషయమని తెలిపారు. అంతే కాకుండా ఈ ఫలితాల్లో అన్ని జిల్లాల్లో బాలికలు టాప్ ర్యాంకులు సాధించడాన్ని మెచ్చుకున్నారు.మెమోల్లో మార్పులు..ఈసారి టెన్త్ మెమోల విధానంలో ప్రభుత్వం మార్పులు చేపట్టింది. ఇప్పటివరకూ గ్రేడింగ్ విధానంలో మెమోలు జారీ చేసేవారు. కానీ ఇక నుంచి ప్రతి సబ్జెక్టులో గ్రేడింగ్‌తో పాటు, విద్యార్థి మార్కులు మోమోలో పొందుపరుస్తారని అంటున్నారు. ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ మార్కులు, జీపీఏ మెమోలో ఉంటాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం ఫైనల్ ఎగ్జామ్స్ లో ప్రతీ సబ్జెక్టుకు 80 మార్కులకు ఎగ్జామ్స్ లో.. మిగిలిన 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా ఇస్తున్నారు.

## వేసవిలో తిరుపతి వెళ్లే ప్రయాణీకుల కోసం బిగ్ డెసిషన్




**సికింద్రాబాద్ :**దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన చేసింది. ప్రధాన రైళ్లు చర్లపల్లి నుంచి రాకపోకలు సాగిస్తున్న వేళ తాజా నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణలో భాగంగా ఇప్పటికే పెద్ద సంఖ్యలో రైళ్లను చర్లపల్లికి మళ్లించారు. ఇదే సమయంలో సికింద్రాబాద్ నుంచి తిరిగి యధా తథంగా రైళ్ల నిర్వహణ పైన ఒక అంచనాకు వచ్చారు. కాగా, పనులను వేగవంతం చేస్తూనే ప్రస్తుతం మాత్రం చర్లపల్లి నుంచే వేసవి ప్రత్యేక రైళ్లను కొనసాగించాలని నిర్ణయించారు.చర్లపల్లి నుంచేసికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల్లో భాగంగా పలు రైళ్లను చర్లపల్లికి మార్పు చేసారు. ప్రస్తుతం జరుగుతున్న ఆధునీకరణ పనులు జూలై నెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆగస్టు నుంచి తిరిగి కొన్ని ప్రధాన రైళ్లు గతంలో మాదిరిగానే సికింద్రాబాద్ నుంచి రాకపోకలకు అవకాశం కలగనుంది. చర్లపల్లికి వెళ్లేందుకు రైల్వే ప్రయాణీకు లు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో, ప్రస్తుతం వేసవి ప్రత్యేక రైళ్లుగా తిరుపతికి ప్రకటించిన వాటిని చర్లపల్లి నుంచే నడపాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు చర్లపల్లి - తిరుపతి ప్రత్యేక రైళ్ల షెడ్యూల్ ను ప్రకటించారు.వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం (వయా వికారాబాద్, గుంతకల్) మార్గంలో 8 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. మే 8 నుంచి 29 వరకు ప్రతి గురువారం సాయంత్రం 4.30గంటలకు చర్లపల్లి నుంచి తిరుపతికి(07257), మే 9 నుంచి 30వ తేదీ వరకు ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి చర్లపల్లికి(07258) ప్రత్యేకరైళ్లు నడప నున్నారు. ప్రత్యేకరైళ్లు మార్గమధ్యంలో సనత్‌నగర్, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సెడాం, యాద్గిర్, కృష్ణ, రాయచూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, గుత్తి, తాడిపర్తి, యర్రగుంట్ల, కడప, రాజంపేట్, కోడూరు, రేణిగుంట స్టేషన్లలో హాల్టింగ్ కల్పించారు.

## నెల్లూరు జిల్లాలో హెూటల్లోకి దూసుకెళ్లిన కారు ఆరుగురు మృతి



**నెల్లూరు:**ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా కోవూరు మండలంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. పోతిరెడ్డిపాలెం వద్ద రోడ్డుపై వెళ్తున్న కారు అదుపుతప్పి హెూటల్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆరుగురు దుర్మరణం చెందగా.. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే చికిత్స కోసం సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.మెడికల్ విద్యార్థులే..ఈ ప్రమాదంలో మృతులంతా నారాయణ మెడికల్ కాలేజీలో మెడిసిన్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం మృతి చెందినవారు నరేష్, అభిషేక్, జీవన్, యగ్నేష్, అభిసాయిలు. అలాగే ఘటన సమయంలో హెూటల్‌లో ఉన్న రమణయ్య అనే వ్యక్తి కూడా ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయాడు. మరో విద్యార్థి నవనీత్ తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ప్రమాదానికి ముందు విద్యార్థులు బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన ఓ నిశ్చితార్థ వేడుకకు హాజరై తిరిగి వస్తున్నారు. అయితే ప్రయాణించే కారు హఠాత్తుగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న హెూటల్‌ను ఢీకొట్టిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ దుర్ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామన్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. మరిన్ని వివరాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## యమపాశమైన చున్నీ పెళ్లైన తొమ్మిది నెలలకే తిరిగి రాని లోకాలకు



**తూర్పుగోదావరి:**కొత్తగా వివాహ బంధం లోకి అడుగుపెట్టిన ఓ యువతికి అప్పుడే నూరేళ్లు నిండిపోయాయి. భర్తకు ఉద్యోగం కూడా రావడంతో కొత్త జీవితం ప్రారంభించాలని కలలు కన్న ఆ యువతికి.. ఆమె చున్నీయే యమపాశంగా మారింది. అనుకోని ఈ సంఘటనతో పల్లి జరిగిన తొమ్మిది నెలలకే యువతి మృతి చెందడం సర్వత్రా విషాదాన్ని నింపుతోంది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తూర్పుగోదావరి జిల్లా కేసనకుర్రుకు చెందిన రామదుర్గ (28)కు.. కోనసీమ జిల్లా పోలవరంకు చెందిన మోహన్ కృష్ణతో తొమ్మిది నెలల క్రితం వివాహం జరిగింది. మోహన్ కృష్ణకు అచ్యుతాపురం సెజ్‌లో.. ఇటీవల ఉద్యోగం రావడంతో వారు పోలవరం నుంచి ఇక్కడికి వచ్చేశారు. సెజ్ కి సమీప ప్రాంతంలోనే ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. అయితే రామదుర్గకు చెవి నొప్పిగా ఉండటంతో.. సోమవారం రాత్రి 7 గంటల సమయంలో ఆమెను తీసుకుని.. మోహన్ ద్విచక్రవాహనంపై ఆసుపత్రికి బయలుదేరారు.

## కులగణనపై కేంద్రం సంచలన నిర్ణయం



**ఢిల్లీ:** తాజాగా బుధవారం భేటీ అయిన కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... త్వరలో జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టనుంది. ఈ సందర్భంగా... జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. దీంతో... ఈ విషయం ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.అవును... దేశంలో కులగణనకు సంబంధించి కేంద్రం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... వచ్చే జనాభా లెక్కల్లో కులగణను చేర్చుతామని తాజాగా ప్రకటించింది. ఇదే సమయంలో.. కులగణన పేరుతో పలు రాష్ట్రాలో కాంగ్రెస్ సర్వే చేయించిందని.. అందులో పారదర్శకత లేదని కేంద్రం పేర్కొంది.ఈ సందర్భంగా స్పందించిన మంత్రి అశ్విని వైష్ణవ్.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఇందులో భాగంగా... కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణనను తెలిపారు.

## బైపోల్ కోసం నేను చనిపోవాలట మరో పిఠాపురం చేస్తామంటున్నారు

**గోదావరి :**ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి పార్టీల నేతలు చేస్తున్న వ్యాఖ్యలు కొత్త టర్న్ తీసుకుంటున్నాయి. గోదావరి జిల్లాల్లో మూడు పార్టీల మధ్య కొత్త లెక్కలు మొదలయ్యాయి. మూడు పార్టీలు సమన్వయంతో పని చేయాలని పార్టీల నేతలు చెబుతున్నా సాధ్య పడటం లేదు. ఇప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాలో తాడేపల్లి గూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఆయన చేసిన కామెంట్స్ మూడు పార్టీల్లోనూ చర్చగా మారాయి .తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేసారు. తనతో ఉన్న కొంత మంది నాయకులు తాను చనిపోవాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. తాను ఎన్డీఏ ఎమ్మెల్యే ని, నేను చనిపోతే బై ఎలక్షన్స్ వస్తే కొంతమంది ఎమ్మెల్యే అయిపోవాలని చూస్తున్నారంటూ సంచలనానికి తెర లేపారు. ఎవరి త్యాగాల వల్ల తనకు ఎమ్మెల్యే సీటు రాలేదు మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తే నియోజకవర్గ ప్రజలు తనను



గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజార్టీతో గెలిపించారని చెప్పుకొచ్చారు. తాను గెలిచాక తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్నానని బొలిశెట్టి వివరించారు. నియోజకవర్గంలో అధికారులను బెదిరిస్తున్నారని బొలిశెట్టి చెప్పుకొచ్చారు. అధికారంలో తాము ఉన్నామని.. ఎమ్మెల్యే చెప్పేది చేస్తే సహించమని అధికారులను హెచ్చరించటం ఏంటంటూ నిలదీసారు. అధికారులను ఇబ్బంది పెట్టి, బెదిరిస్తే సహించేది లేదు-అధికారులను కాపాడు కుంటానని స్పష్టం చేసారు. తాను చనిపోయిన తర్వాత వారు ఎమ్మెల్యే అవ్వాలని కోరుకుంటున్నా రని.. ఇది సరైన విధానం కాదన్నారు. తాను ఎవరి దయ దక్షిణ్యాల వలన గెలవలేదని చెప్పారు. తన నియోజకవర్గాన్ని మరో పిఠాపురం చేసేస్తామని అంటున్నారని.. తానేమీ చేతికి గాజులు తొడుక్కోలేదని బొలిశెట్టి తేల్చి చెప్పారు. తాను స్థలాలు, పొలాలు పూడ్చ లేదని చెబుతూనే..తనకు ఓట్లు వేసిన ప్రజల కోసం తాను పని చేస్తున్నానని వివరించారు. ఏ తెలుగుదేశం పార్టీ కార్యకర్త ను తాను ఇబ్బంది పెట్టలేదు శాసన సభ్యుడిగా తనకు గౌరవం నాకు ఇవ్వాలని సూచించారు. తాను నాశనమై పోవాలని కోరుకునే వారు ఇక తన వద్దకు రావద్దని సూచించారు. టీడీపీ నేతలను ఉద్దేశించి ఇప్పుడు బొలిశెట్టి చేసిన వ్యాఖ్యల పైన కూటమి పార్టీల్లో చర్చ మొదలైంది.

## నేరుగా శ్రీవారి దర్శనం, పరిమితులు



**తిరుమల:**తిరుమలలో సాధారణ భక్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి రద్దీ వేళ కొత్త నిర్ణయాల అమలుకు సిద్దమైంది. రేపు (మే 1) నుంచి తిరుమలలో బ్రేక్ దర్శనాల వేళల్లో మార్పులు జరుగుతున్నాయి. బ్రేక్ దర్శనాల మార్పును ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు టీటీడీ సిద్దమైంది. ఇక.. సిఫారసు లేఖల పైన దర్శనాల విషయంలోనూ టీటీడీ ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. ప్రస్తుతం తిరుమలలో రద్దీ తగ్గింది. భక్తులు నేరుగా శ్రీవారిని దర్శించుకుంటున్నారు. ఇక, టీటీడీ భక్తులకు సైతం కొన్ని సూచనలు చేసింది.నేరుగా శ్రీవారి దర్శనంసిఫారసు లేఖల రద్దు వేసవి సెలవుల్లో భారీగా పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా టీటీడీ కొత్త నిర్ణయాలు తీసుకుంది. మే 1వ తేదీ నుంచి బ్రేక్ దర్శనాల్లో మార్పులు చేస్తోంది. అదే విధంగా మే 1వ తేదీ నుంచి జూలై 15వ తేదీ వరకు సిఫారసు లేఖలు అనుమతించకూడదని నిర్ణయించింది. ప్రజాప్రతినిధులు, టీటీడీ బోర్డు సభ్యుల సిఫార్సు లేఖలు చెల్లవని టీటీడీ స్పష్టం చేసింది. ప్రొటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్య త కల్పించేందుకు సిఫార్సు లేఖలు రద్దు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. అదే విధంగా బ్రేక్ దర్శనాల సమయంలో మార్పుల ను ప్రయోగాత్మాకంగా అమలుకు నిర్ణయించింది.బ్రేక్ వేళల మార్పు తిరుమలలో మే 1 నుంచి వీఐపీ బ్రేక్ దర్శనాల సమయంలో టీటీడీ మార్పులు చేసింది. మే 1 నుంచి ఉదయం 6 గంటల నుంచి వీఐపీ బ్రేక్ దర్శనాలు ప్రారంభం అవుతాయని వెల్లడించింది. వేసవి సెలవుల రద్దీ దృష్ట్యా ప్రొటోకాల్ వీఐపీలకు మాత్రమే వీఐపీ దర్శనం కల్పిస్తామని వెల్ల డించింది. మే 1 నుంచి జులై 15వ వరకు ఈ నిర్ణయం అమలు చేయనున్నట్లు టీటీడీ అధికా రులు స్పష్టం చేసారు. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకు న్నట్లు వెల్లడించింది. ఈ వేళల మార్పు ద్వారా ఎక్కువ సమయం క్యూ లైన్లలో ఉంటున్నా సాధా రణ భక్తులకు ప్రయోజనం కలుగుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న కొత్త వేళల ద్వారా ఎలాంటి ఫలితం నిర్ణయించనున్నారు.

## వృద్ధురాలిని ఎంత ఈజీగా మోసం చేశాడంటే

**హైదరాబాద్, ఏప్రిల్ 30:** మోసపోయే వాళ్లు ఉంటే.. మోసగించే వాళ్లు కోకొల్లుగా ఉంటారు. సొంతవారినే నమ్మించి నట్టేట ముంచుతారు. ముందు అంతా మంచిగా ఉన్నట్లు నటించి.. ఆపై తమ అవసరం తీరిపోగానే అసలు రూపాన్ని బయటకు తీస్తారు. మోసం చేసే వారిని గుర్తించే లోపే.. ఉన్నదంతా ఊస్టు కూడా అయిపోతుంది. మోసం చేసే వారి మాటలు కూడా ఎంతో తీయగా ఉంటాయి. అమాయకులను తమ మాటలతో ఈజీగా నమ్మించేస్తారు. తమకు కావాల్సింది దక్కగానే వారికి కనిపించకుండా పరారవుతుంటారు. లేదా మోసపోయినట్లు గుర్తించి నిలదీస్తే వారిని బెదిరింపులకు పాల్పడతారు. అంతేకాకుండా ప్రాణాలు తీసేందుకు వెనకాడరు మోసగాళ్లు. ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. వృద్ధిరాలి పట్ల కేటుగాడు చేసిన మోసం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. వృద్ధురాలు ఎలా మోసపోయింది.. ఆ కేటుగాడు ఎలా మోసం చేశాడో ఇప్పుడు తెలుసుకుందాం.హబ్సిగూడకు చెందిన వృద్ధురాలకి నాగేశ్వర్ శర్మ 2022లో పరిచయం అయ్యాడు.



వృద్ధురాలితో మంచిగా ఉన్నట్లు నటిస్తూ ఆమె వెనక మోసానికి తెరతీశాడు. ఈ విషయాలేమి తెలియని వృద్ధురాలు.. నాగేశ్వర్‌ను ఎంతో నమ్మింది. కోట్లలో నగదును అతడికి ఇచ్చింది. చివరకు మోసపోయినట్లు గుర్తించిన వృద్ధురాలు పోలీసులను ఆశ్రయించింది. వేలంలో ఆస్తులు ఇప్పిస్తానంటూ వృద్ధురాలి నుంచి దాదాపు 5.71 కోట్ల రూపాయలను కాజేశాడు కేటుగాడు.తాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆస్తుల విభాగం మేనేజర్‌గా పనిచేస్తున్నానంటూ వృద్ధురాలిని నమ్మించాడు నాగేశ్వర్. ఎస్‌బీఐ.. వేలంలో బంగారం, ఫ్లాట్లు, కార్లు విక్రయిస్తోందని.. తక్కువ ధరకే వస్తాయని నమ్మబలిగారు. ఇది నిజమని నమ్మిన వృద్ధురాలు నాగేశ్వర్‌కు పెద్దమొత్తంలో డబ్బులు సమర్పించింది. వృద్ధురాలికి అనుమానం రాకుండా 4 ఫ్లాట్లు, 4 ప్లాట్లు, 2 కార్లు వేలంలో ఇప్పించినట్లు ఫేక్ డాక్యుమెంట్లు కూడా సృష్టించాడు. దీంతో పలు దఫాల్లో దాదాపు రూ.5.71 కోట్ల రూపాయలను నాగేశ్వర్‌కు ఇచ్చింది. అయితే నెలలు గడుస్తున్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో అనుమానం వచ్చిన వృద్ధురాలు.. నాగేశ్వర్‌ను నిలదీసింది. దీంతో తన అసలు రంగును బయటపెట్టాడు కేటుగాడు. డబ్బులు ఇచ్చేది లేదని, ఇంకా ఎక్కువగా వాగితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగారు. తాను మోసపోయానని గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## డబుల్ డెక్కర్‌కు మెట్రో రెడ్‌సిగ్నల్..



**హైదరాబాద్ :** మహారాష్ట్రలోని నాగ్‌పూర్ తరహాలో హైదరాబాద్‌లో నిర్మించాలని భావించిన డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ (రోడ్డు మార్గం, ఆపైన ఫ్లైఓవర్, ఆపైన మెట్రోకారిడార్) నిర్మాణం దాదాపు ఆగిపోయినట్లే. హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) తిరకాసు పెట్టడంతో ఈ ప్రాజెక్టు పక్కకు పోయింది. మెట్రోలైన్‌ను తాము సొంతంగా నిర్మించుకుంటామని స్పష్టం చేసింది. దీంతో హెచ్ఎండీఏ ఎలివేటెడ్ కారిడార్, మెట్రో కారిడార్లను ఎవరికి వారు నిర్మించుకోనున్నారు. వేర్వేరు ప్రాజెక్టుల వల్ల ఆ మార్గంలో భూ సేకరణ, సర్వీసు రోడ్డు విస్తరణ సమస్యలతో పాటు నిర్మాణ వ్యయం భారీగా పెరగనుంది.నార్త్ సిటీ మెట్రో నేపథ్యంలో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల క్రితం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విధితమే. కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చేందుకు ఇప్పటికే నిర్ణయించిన ఎలివేటెడ్ కారిడార్లను డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లుగా మార్చాలని సూచించడంతో ఆ మేరకు డిజైన్లను హెచ్ఎండీఏ రూపొందించింది. 18.100 కిలోమీటర్ల మేర శామీర్‌పేట మార్గంలో ఆరులైన్లలో ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో 12.1 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్, కండ్లకోయ మార్గం (5.320 కిలోమీటర్ల) ఎలివేటెడ్ కారిడార్‌లో సుమారు 4 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను నిర్మించాలని నిర్ణయించారు. ఎలివేటెడ్ కారిడార్లకు రూ.3,812 కోట్ల వరకు వ్యయం కానుండగా, డబుల్ డెక్కర్ నిర్మాణానికి మరో 40శాతం వ్యయమని అంచనా వేశారు.డబుల్ డెక్కర్ నిర్మాణ ప్రతిపాదన ఇలా..రోడ్డు మార్గం, ఆపైన ఫ్లైఓవర్, ఆపైన మెట్రో కారిడార్ నిర్మించేలా డబుల్ డెక్కర్ ప్రతిపాదనలు రూపొందించారు. రోడ్డు (పునాది) నుంచి పిల్లర్లను మెట్రోకు కనెక్ట్ చేసేలా హెచ్ఎండీఏ డిజైన్ చేసింది. ఆరు లేన్లతో ఫ్లైఓవర్‌ను హెచ్ఎండీఏ నిర్మించనుండగా, ఫ్లైఓవర్‌పై పిల్లర్‌ను కొంత మేరకు పెంచి దానిపై మెట్రో నిర్మాణం హెచ్ఎంఆర్ఎల్ చేపట్టాలని భావించారు. అయితే హెచ్ఎంఆర్ఎల్ అధికారులు ఇటీవల డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఆసక్తి చూపలేదు. తాము ప్రత్యేకంగా నిర్మించుకుంటామని ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు తెలిసింది. దీంతో పాత డిజైన్లలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి హెచ్ఎండీఏ అధికారులు చర్యలు చేపడుతున్నారు.భవిష్యత్‌లో ఇబ్బందులుడబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం నాగ్‌పూర్‌లో 5.6 కిలోమీటర్ల మేర నిర్మించింది. ఆసియాలో అతి పొడవైనదిగా నిలిచింది. పూణేలో కూడా 1.6 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దీనివల్ల భూసేకరణ, నిర్మాణ వ్యయం తగ్గుతాయని, స్థానికంగా ట్రాఫిక్ ఇబ్బందులు తీరుతాయని మహారాష్ట్ర సర్కార్ భావిస్తోంది. కానీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ ఇబ్బందులు తీరేందుకు, మెరుగైన ప్రజారవాణా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నిర్ణయించిన డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి హెచ్ఎంఆర్ఎల్ అడ్డుకట్ట వేయడం సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఎలివేటెడ్ కారిడార్ 60 మీటర్లతో రానుండగా, ఆ పక్కన మెట్రో పిల్లర్లు రానున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో సర్వీసు రోడ్డు విస్తరణకు అడ్డంకులు ఏర్పడ నున్నాయి. ప్రాజెక్టుల వ్యయం రెండింతలకు పైగా పెరగనుంది.

## దేశద్రోహం కేసులో చిన్మయ్ కృష్ణదాస్‌కు బెయిల్ మంజూరు

**బంగ్లాదేశ్ :**కొన్ని నెలల క్రితం బంగ్లాదేశ్‌లో అరెస్ట్ అయిన ఇస్కాన్ మాజీ ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్‌కు అక్కడి కోర్టు ఊరటనిచ్చింది. దేశద్రోహం కేసులో అరెస్టయిన ఆయనకు తాజాగా బంగ్లాదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ పరిణామం ఆయన మద్దతుదారుల్లో హర్షం వ్యక్తం చేస్తోంది. చిన్మయ్ కృష్ణదాస్‌ను బంగ్లాదేశ్ పోలీసులు దేశద్రోహం ఆరోపణలపై అరెస్టు చేశారు. ఒక హిందూ సమాజ ర్యాలీలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించారనేది ఆయనపై వచ్చిన ప్రధాన ఆరోపణ. అదే సమయంలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని ఆయనతో సహా 18 మందిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో గతేడాది అక్టోబర్ 30న ఆయనను చిట్టగాంగ్‌లో అరెస్టు చేశారు. ఈ అరెస్టు భారతదేశంలోనూ తీవ్ర కలకలం రేపింది.అక్టోబర్ 25న లాల్‌డింగి మైదానంలో నిర్వహించిన ర్యాలీలో బంగ్లాదేశ్ జెండాకు మించి ఎత్తులో కాషాయ పతాకాన్ని ఎగురవేయడమే ఈ కేసులకు



కారణమైంది.ఆయన అరెస్టు నేపథ్యంలో దేశీయంగా మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. అరెస్టు అనంతరం చిన్మయ్ కృష్ణదాస్‌కు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాదులు అనేక ప్రయత్నాలు చేశారు. అయితే కింది కోర్టులు ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించాయి. తాజాగా హైకోర్టు ఆయన అనారోగ్యం, విచారణ లేకుండా జైలులో ఉండటం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేసింది. చిన్మయ్ కృష్ణదాస్ గతంలో ఇస్కాన్‌లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆయన అరెస్టు సమయంలో ఇస్కాన్ బంగ్లాదేశ్ శాఖ ఆయన చర్యలతో తమకు సంబంధం లేదని ప్రకటించింది. అయితే తాజాగా బెయిల్ మంజూరు కావడంతో ఇస్కాన్ వర్గాలు ఎలా స్పందిస్తాయో చూడాలి. చిన్మయ్ కృష్ణదాస్‌కు బెయిల్ మంజూరు కావడం ఆయన మద్దతుదారులకు ఊరటనిచ్చే విష యం. అయితే దేశద్రోహం కేసు ఇంకా కొనసాగు తుండ టంతో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చూడాలి.

# కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా... నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్ధతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది. కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్ల వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా, ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్ధతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితుల నుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి



భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తి పోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మి కోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

# సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ

**● కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్**

**కొత్తగూడెం,ఏప్రిల్30:** మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్తాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఊరువది..ఉపాధికోసం పరుగు

**● పట్టణాల్లో భవన కార్మికులుగా జీవనం**

**● హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ**



**విజయనగరం,ఏప్రిల్30:** విజయనగరం జిల్లా పేరు చెప్పగానే కార్మికులు, వలసలు గుర్తుకు వస్తాయి. జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాథలు వినిపిస్తారు. ఊరిలో పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాధిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పనిదొరక్క వలస పోతున్నారని అనేక కుటుంబాల వారు చెబుతున్నారు. జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలస పోయాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు కనిపిస్తాయి. ఉపాధిహామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నవారు అధికం. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్‌ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో



జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాథలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఈ పరిస్థితులు మారాల్సి ఉంది. స్వగ్రామంలోనే ఉపాధి దక్కేలా చూడాలని కోరకుంటున్నారు.

# వ్యసనం అనర్థ హేతువు

## (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,ఏప్రిల్30:** సోమరిని ఎవ్వరూ ఏమీ చేయలేరు. కష్టపడే తత్వం లేని వారిని దేవుడు కూడా ఆదుకోలేడు. ఎవరో వస్తారని ఏదో చేస్తాని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను



మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు.

# నిరుపేదలమైన మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వేడుకుంటున్న గ్రామస్తులు



**బజ్జూర్ : ఏప్రిల్ 30,**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల పరిధిలోని ఉట్స్ సారంగపల్లి లో అనర్హులుగా గుర్తించారని,బెజ్జూర్ మండల ఎంపీడీవో చొరవ తీసుకుని ఉట్స్ సారంగపల్లి (సల్గుపల్లి) గ్రామానికి చెందిన జనగాం దుర్గుబాయి,కి ఇద్దరు కుమారులు, ఒక కూతురు,, ఆత్రం సరితా,ఒక కుమారుడు, భర్తలేరు, ధరవత్ పద్మ భర్తలేరు,ఇద్దరు కూతురులు ఒక కుమారుడు గలరని,గరిబోళ్ళమని మాకు ఇండ్లు, భూములులేవని రెక్కడితే దొక్కడే పరిస్థితి నిరుపేద లకుటుంబాలకు చెందిన వారమని, మాలాంటి వారు చాలా మంది అర్హులు ఉన్నామని, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా ఇందిరమ్మ కమిటీ వారు అనర్హులకు ఇండ్లు ఇచ్చారని,మా పేర్లు జాబితాలో లేవని,అధికారులుమా ఇండ్లను పరిశీలించి ఇండ్లు మంజూరు చేయాలనీ ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బీద వాళ్లను గుర్తించి ఇండ్లు మంజూరుచేయాలనిఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నామని కన్నీరు మున్నిరై వారు మీడియాను ఆశ్రయించి న్యాయం చేయాలని వేడుకొంటున్నారు.

# నింగి నేల మేము సైతం సంస్థ చే శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు

## అందుకున్న కాగజ్ నగర్ కళాకారుడు డోంగ్రి సంతోష్



**సిర్పూర్ కాగజ్నగర్ : ఏప్రిల్ 30,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని కాగజ్నగర్ మండలానికి చెందిన కళాకారుడు డోంగ్రి సంతోష్ ప్రతిభకు దక్కిన గుర్తింపు బుధవారం నింగి నేల - మేము సైతం సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు ప్రోగ్రామ్ తెలంగాణలోని 33 జిల్లాల తెలంగాణ ఉద్యమ సాధనకై క ృషిచేసిన కళాకారులకు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు ఇవ్వడం అన్నది చాలా ఆనందంగా ఉంది . ఈ యొక్క అవార్డు ప్రోగ్రామ్ లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్నగర్ కి చెందిన డొంగ్రి సంతోష్ ని న ృత్య కళాకారుడుగా గుర్తించి శ్రీకాంత్ చారి అవార్డు అందజేయడం చాలా ఆనందంగా ఉంది కావున ఈ సందర్భరేగా ఈ యొక్క సంస్థకు మా యొక్క కళాకారుల పక్షాన కళాకారులను ప్రోత్సహిస్తూ నందుకు ఎంతో ఆనందంగా ఉంది అని న ృత్య కళాకారులు డొంగ్రి సంతోష్ అన్నారు.ఎన్నో అవస్థలు పడి తెలంగాణ సాధనకై కళాకారుల క ృషి ముఖ్యపాత్ర పోషించడం సంతోష దాయకమని అన్నారు.కళాకారులను ఏ ప్రాభుత్వం గుర్తించక పోయినా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని 33 జిల్లాలలో ని కళాకారులకు గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగుల కమిటీ అనువోజు వెంకన్న,దరువు అంజన్న, నాగరికంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య కారణమే విద్యార్థులకు ఉత్తీరత మార్కులు

**-మండలంలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో 450పైగా మార్కులు 15 మంది విద్యార్థులు సాధించారు**
**-పదో తరగతి ఫలితాలపై ఉపాధ్యాయులను అధికారులు తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు**



**చెన్నారావుపేట: 30 ఏప్రిల్** :బుధవారం తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి ఫలితాలు వెల్లడించగా వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు 450 పైగా మార్కులను సాధిం చారు.ఫలితాలు వెల్లడించిన అనంతరం మండల విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు, గ్రామ స్తులు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హెచ్ఎం తేజావత్ జయ అలాగే ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్ఎం జయ మాట్లా డుతూ: పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాసిన 38 మందికి గాను 37 మంది విద్యార్థులు ఉత్తీరులు అయ్యారని, ఈ ఫలితాలలో ఊట్ల చైతన్య 529 మార్కులు, బి.శ్రీజ 504 మార్కులు, వెలిదె ఆకాష్ 500 మార్కులు, అలాగే 15 మందికి పైగా విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించడం అలాగే విద్యార్థులు సైతం అహర్నిశలు కష్టపడడం నేడు విద్యార్థుల ఉత్తీర?త మార్కులకు సాధ్యమని అన్నారు.

# కంగ్టి మండలంలో పదవ తరగతి పరీక్షల్లో 100కు 100% ఉత్తీరులు

## ఎంఈఓ రహీమొద్దీన్



**సంగారెడ్డి,కంగ్టి,ఏప్రిల్ 30** ::సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థిని విద్యార్థుల ందరూ ఉత్తీరులయ్యారని ఎంఈఓ రహీమొద్దీన్ తెలిపారు.ఈ సందర్భరేగా ఎంఈఓ మాట్లాడుతూ 582 మార్కులతో రాథోడ్ పరశు రామ్, మండల్ ప్రథమ స్థానాన్ని సాధిం చారు.లిటిల్ స్టార్ పాఠశాల విద్యార్థినిలు 580 మార్కులతో ఆలూరే భాగ్యశ్రీ, మండల ద్వితీయ స్థానాన్ని సాధించారు.తడ్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 107, మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 107, ఉత్తీరు?లయ్యారని అన్నారు.తడ్కల్ ఉర్దూ మీడియం పాఠశాల నుంచి పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులందరూ ఉత్తీరులయ్యారని అన్నారు.కంగ్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పరీక్షలు వ్రాసిన విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉత్తీరు?లయ్యారు.కంగ్టి మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు అందరూ తీర?త సాధించడం జరిగిందని ఎంఈఓ తెలిపారు.

## 139వ అంతర్జాతీయ మే డే శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేష్




**నర్సంపేట: 30 ఏప్రిల్** నేడు 139వ అంతర్జాతీయ మే డే సందర్భరేగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరి ముఖ్యంగా కార్మిక సోదరులందరికీ మే డే శు భాకాంక్షలు తెలియజేసిన ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేష్. ప్రపంచంలోని కార్మిక, శ్రామికులు మేడే దినోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఈ మేడే దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఎర్రజెండాలను ఎగురవేసి ప్రతి గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. చికాగో వీరులకు నివాళి అర్పిస్తూ, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా శ్రామిక లోకాన్ని ఐక్యం చేయడానికి ఎర్ర జెండాలు ఎగరవేసి మన ఐక్యతను, మన పోరాట సూర్తేని చాటాలని కోరారు.

# ఆర్టీసీ సమ్మె సైరన్.. మే 7 నుంచి బస్సులు బంద్

**తెలంగాణ : ఏప్రిల్ 30,** :తెలంగాణలో సమ్మె సైరన్ మోగింది. మే 7 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న ప్రకటించారు. ఆర్టీసీ సమ్మె పై నారాయణగూడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన కార్మిక సంఘాలు సమ్మె వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న... మే డే స్ఫూర్తితో ఆర్టీసీ సమ్మెకు సిద్ధమైనం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలి. మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలి. సమ్మెకు ముందు ఆర్టీసీ కార్మికులు మే5 న కార్మిక కవాతు చేపడుతున్నాం. ఆర్టిసి కళ్యాణ మండపం నుంచి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు ఉంటుంది.మే 7 నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మె కు వెళ్ళబోతున్నం. కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జెఏసిలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం



లేదు . యూనియన్ లకు అతీతంగా అందరు సమ్మెకు కలిసి రావాలి. సీఎం త్వరగా ఆర్టీసీ విలీనాన్ని చేపట్టాలి. ఆర్టీసీలో ప్రజాపాలన చేయాలని కోరుతున్నాం. ప్రైవేటీకరణకు మూలమైన ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలి. 2021 వేతన సవరణ చేయాలి, పెండింగ్ బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా ఆర్టీసి కార్మికులను ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వంలో ఆర్టిసి విలీన ప్రక్రియ చేపట్టాలి. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలి. సీఎం వెంటనే ఆర్టీసీలో నెలకొన్న సమస్యల పై తమ వైఖరి తెలపాలి అని డిమాండ్ చేశారు.సమ్మె ఆగదు: ఆర్టీసీ జెఏసి వైస్ చైర్మన్ థామస్ రెడ్డిలిఆర్టీసీ కార్మికుల సమస్యలపై మే 7 న సమ్మె కు వెళ్తున్నాం. ఇప్పటికే లేబర్ కమిషన్ కు సమ్మె పై లేటర్ ఇచ్చాం. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే 7వ తేది నుంచి సమ్మె జరుగుతుంది. సీఎం ఆర్టీసీ పై మీ వైఖరి చెప్పండి, మా సమస్యలను పరిష్కరించండి. చిత్త శుద్ది ఉంటే మిగతా అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలి . ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు, ప్రై వెట్ బస్సులను నడపొద్దు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టిసి ఉద్యోగులకిచ్చిన హామీల సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలి. సంస్థలో పారిశ్రామిక అశాంతి కలగకుండా చూడాలని జేఏసీకోరుతోంది.

# మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**వరంగల్ జిల్లా: ఏప్రిల్, 30.** : వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ బొమ్మ గాని రవీందర్ రెడ్డికి సమ్మె నోటీసును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్మిక సంఘ నాయకులు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఎం సాగర్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ ,పాల్గొని మాట్లాడుతూ 100 సంవత్సరాల కాలంలో ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలు చేసి కార్మిక హక్కులను సాధించుకుంటే ఈ పది సంవత్సరాల కాలంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక హక్కులను చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా కొత్త చట్టాలను తీసుకొచ్చి యాజమాన్లకు పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తూ, ఈరోజు కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం కొనసాగిస్తుందని, పని గంటలు ఈఎస్ఐపిఎఫ్ పెన్షన్ సౌకర్యాలు పని భద్రత రకరకాల చట్టాలను తొలగిస్తూ కార్మిక వర్గాన్ని సంఘాలు పెట్టుకోకుండా హ క్కులను అడగకుండా పోరాటాలను చేయకుండా నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు పెరగడం మూలంగా కార్మిక వర్గం ప్రజానీకం కొనలేని స్థితిలో కొట్టుమిట్టాడుతూ ఇబ్బందులకు గురి అవుతున్నారు. దేశంలో ఉన్న ఖనిజ సంపద ప్రభుత్వ రంగ సంస్థలను కుళ్ళు గుత్తగా కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తూ ఉన్న పరిస్థితి దాపరించిందన్నారు. అందుకోసమే బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు అసోషన్స్ ఫెడరేషన్లు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా వరంగల్ జిల్లాలో ఉన్న చాంబర్ ఆఫ్ కామర్స్ లో ఉన్న అన్ని వ్యాపార వాణిజ్య సంస్థ లకు మే 20న బందును పాటించాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రెజరరు ఆలే సంపత్, అర్తి సెక్షన్ ప్రెసిడెంట్ లింగారెడ్డి, కాటన్ సెక్షన్ ప్రెసి డెంట్ చిరుతలపల్లి వీరారావు ,ఏఐసి సి టి యు జిల్లా కార్య దర్శి అక్కెనపల్లి యాదగిరి, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం

**సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ :ఏప్రిల్ 30,**
:కొలువుదీరిన న్యాయవాద కార్యవర్గం ఇటీవల విజయం సాధించిన బార్ అసోసియేషన్ కార్యవర్గం బుధవారం కొలువుదీరింది. తొలుత ప్రొటెం స్పీకర్ గా సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాస రావు ను ఎన్నుకొనగా ఆయన నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా సాముల రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చనగాని యాదగిరి, సంయుక్త కార్యదర్శిగా కొట్టు సురేష్, గ్రంథాలయ కార్యదర్శిగా చిత్రం విశ్వనాథం, కోశాధికారిగా ఉప్పల గోపాలక ృష?మూర్తి, కార్యవర్గ సభ్యులుగా ధూళిపాల శ్రీనివాసరావు, కమతం నాగార్జున, షేక్ సైదా హుస్సేన్, గొట్టే ప్రశాంత్, చిట్టిపోతుల రమేష్ లతో ప్రొటెం స్పీకర్ కాల్వ శ్రీనివాసరావు ప్రమాణ



స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గం సమావేశమై అదనంగా రామినేని వెంకటేష్, బానోతు శంకర్ నాయక్ లను కార్యవర్గ సభ్యులుగా, కాల్వ శ్రీనివాసరావు ను అధికార ప్రతినిధిగా, కోలా రమాదేవి ని మహిళా ప్రతినిధిగా కార్యవర్గం లోనికి తీసుకుంటూ ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం వారి చేత అధ్యక్షులు సాముల రాంరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా సాంస్క ృతిక మరియు క్రీడల కార్యదర్శి గొల్ల గోపి నవీన్ కార్యవర్గ సభ్యులు బానోత్ శంకర్ నాయక్ లు అందుబాటులో లేని కారణంగా వారు ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. వారిచేత త్వరలోనే ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు అధ్యక్షులు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు, పుర ప్రముఖులు గజమాల, శాలువాలు, పూల దండలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భరేగా అధ్యక్షులు సాముల రాంరెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అసోసియేషన్ అభివ ృద్ధికి తన శాయశక్తుల క ృషి చేస్తానని,అందుకు అందరూ సహకరించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.పీ.లు, ఏ.పీ.పీ. లు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగుళూరులో డాక్టర్ బసవలింగ అవదూతకు అన్న బసవన్న అవార్డు

**ప్రధానం చేసిన సుమంగళి ఆశ్రమ నిర్వాహకులు**
**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**జుక్కల్: ఏప్రిల్ 30,** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ తాలూకా మల్లయ్యగిరి, దేగల్ మాడి, బసవ కళ్యాణ్, మూడు ఆశ్రమల పీఠాధిపతి డాక్టర్ బసవలింగ అవధూతకు,అన్న బసవన్న అవార్డును బుధవారం రోజున ప్రదానం చేశారు. కరా?టకలోని బెంగుళూరులో గల చోళనాయకనహల్లి ఆశ్రమంలో ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణతోపాటు కరా?టక, మహారాష్ట్ర వంటి ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు మాట్లాడుతూ:- డాక్టర్



బసవలింగ అవధూత గత మూడు దశాబ్దాలుగా సామాజిక, వైదిక, ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారాని పేర్కొన్నారు. ఈ క్రమంలో అనేకమంది భక్త జనాన్ని బసవలింగ అవధూత సంపాదించుకున్నారాని వారు ప్రశంసించారు. డాక్టర్ బసవలింగ అవధూత ప్రస్తుతం మూడు ఆశ్రమాలు ఉన్నాయని వాటి ద్వారా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని నిర్వాహకులు వివరించారు. ప్రతి పౌర?మి అమావాస్యల సమయాల్లో భక్తులు డాక్టర్ బసవలింగ అవధూత ఆశ్రమాలకు తరలివస్తారని వారికి ఎదురయ్యే అనేక సమస్యలను పరిష్కరిస్తూ ఉంటారని తద్వారా భగవంతుడి మార్గాన్ని భక్తులకు తెలియజేస్తారని తెలిపారు. ఈ విధంగా వీరందరూ నిరంతరం డాక్టర్ బసవలింగ అవధూత తోటి భగవంతుడి స్మరణతో ఉంటారని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ బసవలింగ అవధూత మాట్లాడుతూ:- సమాజంలోని అందరినీ ఒకే రకంగా చూడాలని, మంచినీ మాత్రమే స్వీకరించాలని చెప్పారు.
ఎదుటి వ్యక్తికి చేతనైతే సహాయం చేయాలే తప్ప చెడు చేయకూడదని వివరించారు. నిత్యం తన వద్దకు వచ్చి వారికి తాను ఇదే బోధిస్తుంటానని తెలిపారు. మంచి చేయడం ద్వారా భగవంతుని క ృపకు పాత్రులు కావాలని ఎల్లప్పుడు వివరిస్తాను అని చెప్పారు...

## జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**వరంగల్ జిల్లా: 30 ఏప్రిల్**
హన్మకొండ జిల్లా ఏకశిలా పార్కు వద్ద వరంగల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.ఈ సందర్భరేగా బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ: ప్రజాస్వామ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టు సోదరులందరినీ గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు నయవంచనకు గురి చేస్తు డబల్ బెడ్ రూమ్ లు కేటాయించి కట్టించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని అర్హులైన జర్నలిస్టు సోదరులందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు కేటాయించినప్పటికీ ప్రభుత్వాలు ఉపయోగించుకోవడంలో విఫలమై పేద మధ్యతరగతి జర్నలిస్టుల సోదర కుటుంబాల జీవితాలతో చలగాటమాడుతూ కాలక్షేపం చేస్తున్నారు అని అన్నారు.జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పరిమితి రెండు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేయడంతో పాటు అన్ని వ్యాధులకు వర్తింపజేయాలని, వరంగల్ ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య




అతిథులుగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, మాజీ మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా గారు, గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరి శంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనరల్ నాలెడ్జ్ పై అవగాహన కార్యక్రమం



**,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** వేసవి విజ్ఞాన తరగతుల మూడవ రోజైన బుధ వారం నాడు మర్రిపాడు శాఖ గ్రంధాల యంలో హాజరైన విద్యార్థులకు ఇన్చార్జి లైబ్రేరియన్ జనరల్ నాలెడ్జ్ తెలుగు మాసాలు నక్షత్రాలు రాశులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముందుగా హాజరైన విద్యార్థులు చేత తెలుగు కథల పుస్తకాలను చదివించడం జరిగింది.నేటి విద్యార్థులు ఆంగ్లమాధ్యంలో విద్యాభ్యాసం చేస్తున్నప్పటికీ మాతృభాషలో పరిజ్ఞానం కలిగి ఉంటేనే తెలుగు భాష పై పట్టు సాధించగలరని సూచించారు తెలుగు కథల పుస్తకాలు నిత్యం చదవడం వల్ల సులభతరం అవుతుందనిఈ విషయంలో తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. మర్రిపాడు గ్రంథాలయంలో బుధవారం నుండి జూన్ ఆరో తేదీ వరకు ప్రతి బుధ గురువారాల్లో శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించి హాజరయ్యే విధంగా కృషి చేయగలరని కోరడం జరిగింది అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ నిర్వహించడం జరిగింది.

# శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయస్వామి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు





**ఈవూరివారిపాలెం:** చిలకలూరి పేట రూరల్ మండలం, ఈవూరివారిపాలెం గ్రామంలో శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయ స్వామివారి శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిధిగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం నందు జరుగుతున్న శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, మద్దుమల రవి, గట్టినేని రమేష్, పుటిగంటి వెంకటేశ్వర్లు, ధూళిపాళ్ళ పద్మ, గొట్టిపాటి బాబు, కేతినేని శ్రీహరి, నాగభైరు ఆంజనేయులు, కేతినేని శ్రీహరి ( కాటన్ ), ఈవూరి బ్రహ్మానందం, నాగభైరు సాంబశివరావు, దూళిపాళ్ళ శ్రీనివాసరావు, నాగభైరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారి శిలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్...





**ఈవూరివారిపాలెం:**చిలకలూరిపేటమండలంఈవూరివారిపాలెం గ్రామంలో శ్రీ అభయ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారి శిలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో గ్రామ ప్రజలు మరియుఆలయకమిటీసభ్యులఆహ్వానంమేరకుముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ ప్రతిషా మహోత్సవంలో వారికి గ్రామ సర్పంచ్ పద్మావతిశ్రీనివాసరావు,నాగబైరు శ్రీనివాసరావు, ఈవూరి బ్రహ్మానందం, జరుగుల చిన్న సుబ్బారావు , ఈవూరి సోంబాబు , కేతినేని శ్రీధర్ , నాగభైరు ఆంజనేయులు , దండా శ్రీరామ మూర్తి ,జరుగుల వంశీకృష్ణ , జరుగుల రామకృష్ణ సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జాలాది సుబ్బారావు , గడిపూడి దశరథ రామయ్య ,తియ్యగూర నరేంద్ర రెడ్డి తదితరులున్నారుం

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బసవేశ్వరుడి జయంతి వేడుకలు..



**చిలకలూరిపేట:** అక్షర తృతీయ సందర్భంగా..12వ శతాబ్దంలోనే సామాజిక న్యాయానికి, విప్లవానికి బీజం వేసిన మహానీయుడు, వీరశైవ లింగాయత్ సంప్రదాయ స్థాపకుడు, సమానత్వం-కరుణల బోధకుడు బసవేశ్వరుడి జయంతి వేడుకలు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు

# ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించిన కౌన్సిల్..



**చిలకలూరిపేట:**చిలకలూరిపేటలోని పురపాలక సంఘంలో బుధవారం చైర్మన్ షేక్.రఫానీ అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమైంది. ముందుగా ఉగ్రదాడిలో మరణించిన వారి కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సమావేశంలో కౌన్సిల్ ఏజెండాగా 37 అంశాలను పొందుపరిచారు.

# డ్వాక్రా మహిళలకు కోరినంత రుణం : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- స్వయం ఉపాధి రుణాలే కాక, ఇంటినిర్మాణానికి చేయూత : ప్రత్తిపాటి**

**- బీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్. కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమం ప్రారంభంలో ప్రత్తిపాటి.**





**చిలకలూరిపేట:**శక్తియుక్తులే మహిళలకు మేలైన ఆభరణాలని, బంగారంపై ఎంతో మక్కువ చూపే స్త్రీలు... తమలో దాగిఉన్న పసిడిని మించిన ప్రతిభాపాటవాలకు పదును పెట్టి, నేర్చుకున్న విద్యల్లో రాణించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. కుటుంబాలను చక్కదిద్దడంలో నిష్ణాతులైన మహిళలు, తమకు నచ్చిన వృత్తుల్లో కూడా అంతకంటే మిన్నగా అందరూ మెచ్చేలా ఎదగాలని ప్రత్తిపాటి తెలిపారు. పట్టణంలోని సుభానీ నగర్ లోని ముస్లిం కమ్యూనిటీ హాల్ నందు రాష్ట్ర బీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్ కార్పొరేషన్లు సంయుక్తంగా మహిళలకోసం నిర్వహిస్తున్న కుట్టుమిషన్ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని మాజీమంత్రి బుధవారం ప్రారంభించారు. శిక్షణకు వచ్చిన మహిళలతో మాట్లాడిన ఆయన, త్వరలోనే కూటమి ప్రభుత్వం డ్వాక్రామహిళల రుణాల లక్ష్యాన్ని పెంచనుందని, స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలనుకునే మహిళలకు విరివిగా రుణాలు అందించాలనే ఆలోచన చేస్తున్నట్టు చెప్పారు. ఉపాధి మార్గాలే కాకుండా వ్యక్తిగత అవసరాలైన ఇళ్లనిర్మాణానికి కూడా రుణం అందించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేవారికి వడ్డీలపై రాయి తీలు ఇవ్వడంతో పాటు, మరలా కోరినంత రుణం అందించే ఏర్పాట్లు చేస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.అటువంటి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలను తీర్చిదిద్దుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమద్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమాల రవి, కందుల రమణ, శిక్షకురాలు అనితా భాయి, మహిళ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ను సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికిన ప్రకాశం జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్



**పల్నాడు జిల్లా:**పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ పోలీసు శాఖలో చేరి గత 32 సంవత్సరాల కాలం పాటు విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఎస్ బి (స్పెషల్ బ్రాంచ్) రైటర్ గా విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై (ASI -2838,GVSR ఆంజనేయులు) ను బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి వారి సాధకబాధకాల్లో మమేకమై సేవలందించే అవకాశం పోలీసుశాఖ లోనే అధికంగా ఉంటుందన్నారు.పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడు కున్నదని,విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 32 సం'ల కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినం దించారు.పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగం లో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగ అనంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు, ప్రఖ్యాతలు తెస్తాయన్నారు. ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్దత, అంకితభావంతో పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుం దని అన్నారు.సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని,వచ్చిన నిధులను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని,ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పి జె వి సంతోష్ , వెల్ఫేర్ ఆర్.ఐ ఎల్ గోపీనాథ్ ,ఎ ఎ ఓ టీ.దుర్గా ప్రసాద్, పల్నాడు జిల్లా పోలీసు సంఘ అధ్యక్షులు టీ.మాణిక్యాల రావు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మే 2న భారత ప్రధాన మంత్రి పాల్గొనే రాజధాని పునఃనిర్మాణ పనుల కార్యక్రమ సభను సమిష్టిగా జయప్రదం చేద్దాం



**ఏలూరు:-** మే 2న . భారత ప్రధాన మంత్రి పాల్గొనే అమరావతి రాజధాని పునఃనిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో మే 2న గౌ. ప్రదాని నరేంద్రమోది పాల్గొనే అమరావతి రాజధాని పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. రవాణా, త్రాగునీరు సదుపాయం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా సభా వేదికకు చేరుకోవడం వంటి సన్నాహక ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి 300 బస్సులో 13,250 మంది తరలి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా మంచినీరు, వైద్య సదుపాయం, ఆహారం అందించడంతో పాటు రాక పోకలకు ఎలాంటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సమయానికల్లా బస్సులను సిద్ధం చేయాలని ఉప రవాణా కమీషనర్ ను ఆదేశించారు. ప3తి బస్సుకు మెడికల్ సిబ్బందిని కేటాయించాలన్నారు. ప్రధాని పర్యటనకు ప్రజలను తీసుకువెళ్లి తిరిగి తీసుకొచ్చేవరకు మోనాటరింగ్ చేసుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రధాన మంత్రి పర్యటనలో భాగంగా జిల్లా ప్రజలను ఆయా బస్సుల్లో పంపేందుకు విధులను కేటాయించిన ప్రతిఒక్క అధికారి, సిబ్బంది, బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు.

# పిఎంఇజిపి కింద మంజూరైన యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి

**సింగిల్ విండో పథకం ద్వారా 23 పరిశ్రమలకు అనుమతులు**

**14 పరిశ్రమలకు రూ. 1. 25 కోట్ల ప్రోత్సాహకాలు**

**ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల స్థాపనకు చొరవ చూపాలి..**

**కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం**





**ఏలూరు :**ఏలూరు, ప్రధాన మంత్రి ఉపాధికల్పనా కార్యక్రమం కింద మంజూరైన యూనిట్లు స్థాపనపై దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు పిఎంఇజిపి కింద మంజూరైన ఉపాధియూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలన్నారు. ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు ప్రోత్సహించే దిశగా జిల్లాలో కనీసం 30 స్వయం సహాయక గ్రూపులతో యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరులో కార్పెట్ క్లస్టర్ ఏర్పాటులో భాగంగా ఇప్పటికే భూమికి సంబంధించిన అంశాలు పూర్తయినందున తదుపరి విద్యుత్, ఎన్ఓసి విషయాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఐటిడిఏ పరిదిలో డాల్ మిల్, జీడిగింజల పరిశ్రమ, చింతపండు, తదితర యూనిట్ల స్థాపనకు చొరవచూపాలని ఐటిడిఏ, సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలవరం నియోజకవర్గ పరిధిలో ఉద్యానవన, వ్యవసాయ రంగాల విస్తరణపై తగు చర్యలు తీసుకోవాలన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు భూమి అవసరత కలిగిన పారిశ్రామిక వేత్తలు ఏవిధంగా ధరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను అవగాహన పరిచే కరపత్రాలను ముద్రించాలని పరిశ్రమల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిఎం విశ్వకర్మపథకం కు సంబంధించి ప్రగతి తీరుపై కలెక్టర్ సమీక్షించారు. శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి స్థానిక పోర్టల్ లో కూడా వివరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో సింగిల్ విండో కింద ధరఖాస్తు చేసుకున్న 33 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో 23 మంది పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తూ సమావేశం ఆమోదం తెలిపింది. మిగిలిన 10 ధరఖాస్తులకు సంబంధించి లీగల్ అండ్ మెట్రాలజీ, ఫైర్ సర్వీసెస్, కాలుష్యనియంత్రణా మండలి అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల అభివృద్ధి పాలసీని అనుసరించి 14 పరిశ్రమలకు 1.25 కోట్ల రూపాయలను ప్రోత్సాహకాలుగా మంజూరుకు సమావేశం ఆమోదం తెలిపింది. జిల్లాలోని గుర్తించిన 51 పరిశ్రమలను డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తో కూడిన బృందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించిందని వాటిలో 47 పరిశ్రమలు పనిచేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. తనిఖీ సమయంలో గుర్తించిన లోపాలను సంబంధిత పరిశ్రమల యాజమాన్యాలకు తెలియజేసి లోపాలు సవరించిన అనంతరం వాటినుంచి నివేదికలను పొందడం జరిగిందన్నారు. జిల్లాలో ఓఎన్ డిసి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనలో భాగంగా ప్రతి మండలంలో ఆ మండలంలో అనువైన ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు స్థాపనకు సంబంధించి మే 15వతేదీ నాటికి యూనిట్ల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసరావు, డిఆర్డిడిఏ పీడీ ఆర్. విజయరాజు, ఎల్డిఎమ్ నీలాద్రి, కార్మిక శాఖ ఉప కమీషనర్ పి. శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకటేశ్వరరావు , నాబార్డు డిడిఎం టి. అనీల్ కాంత్, ఐటిడిఏ పివో రాములునాయక్, ఎపిఐఐసి జెడ్ఎం కె. బాబ్జి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు , జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ఎన్. జితేంద్ర, డిపివో కె. అనురాధ, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మనసు గెలుచుకున్న మహనీయులు..అప్పన శ్రీరాములు..!

**వర్ధంతి వేడుకలో జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్.**



**కొయ్యూరు :** పార్టీ కార్యకర్తలు, అభిమానులే కాక సామాన్య ప్రజల మనసులు గెలుచుకున్న మహానుభావులు దివంగత టిడిపి నేత,బాలారం మాజీ సర్పంచ్ అప్పన శ్రీరాములు అంటూ జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ కొని యాడారు.బుధవారం దివంగత టిడిపి నేతలు అప్పన శ్రీరాములు, అప్పన రమణాజీ అన్నదమ్ముల వర్ధంతి వేడుకలు మండలంలోని బాలారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరాములు, రమణాజీ సమాధులను సందర్శించి ,వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంవీవీ ప్రసాద్ మాట్లాడుతూ- పార్టీకి ఎనలేని సేవలు చేసిన వారిలో అప్పన శ్రీరాములు బ్రదర్స్ మొదటి వరుసలో ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పన అప్పల నరస, శ్రీరాములు తనయుడు అప్పన ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొని శ్రీరాములు అన్నదమ్ములకు నివాళులర్పించారు. కాగా టిడిపి మండల కార్యదర్శి బంటు లక్ష్మణ్ ఫోన్ లో మాట్లాడుతూ- మండలంలోని టిడిపి నేతలకు, కార్యకర్తలకు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రభాస్ ఎన్ని ఇండస్ట్రీ హిట్లు వదిలేశాడో తెలుసా



డార్లింగ్, పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం రాజాసాబ్, ఫౌజీ చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండింటి తర్వాత స్పిరిట్ త్వరలోనే పట్టాలెక్కబోతోంది. ఈ మూడు సినిమాల తర్వాత కల్కి2, సలార్ 2 పూర్తిచేయాల్సి ఉంది. ఈ ఐదు సినిమాలకే ఎక్కువ సమయం పడుతోంది. తర్వాత సినిమా ఏమిటనేది ఇంకా స్పష్టత రాలేదు. హొంబలే ఫిలింస్ తో వరుసగా మూడు చిత్రాలు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. ప్రస్తుతం పాన్ ఇండియాలో నెంబర్ వన్ హీరోగా చెలామణి అవుతున్నారు. ప్రభాస్ తన కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. అలాగే మరెన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను కూడా వదిలేశాడు.

కథలు నచ్చకపోవడంతో..కొన్ని కథలు నచ్చక, మరికొన్నిసార్లు డేట్లు ఖాళీ లేక వేరే సినిమాలు చేస్తుండటంతో చేయడానికి వీలుపడలేదు. దీంతో ఆ సినిమాలన్నీ వేరే హీరోలతో తెరకెక్కి సూపర్ హిట్ కొట్టాయి. మహేష్ బాబు సినీ జీవితాన్ని మలుపు తిప్పిన ఒక్కడు సినిమా ముందుగా ప్రభాస్ చేయాల్సింది. అయితే స్క్రిప్ట్ చాలా రిస్క్ గా ఉందనిపించడంతో కృష్ణంరాజు, ప్రభాస్ దాన్ని వద్దనుకున్నారు. అలాగే ఆర్య సినిమా కూడా సుకుమార్ ముందుగా ప్రభాస్ తో చేయాలనుకున్నారు. కానీ ఇది కూడా డార్లింగ్ వద్దనుకున్నాడు. ఇదే సినిమాను అల్లరి నరేష్ కు వినిపించగా అతను కూడా తిరస్కరించాడు. చివరకు అల్లు అర్జున్ తో తెరకెక్కింది.

రాజమౌళి సింహాద్రి సినిమా, వినాయక్ దిల్, వంశీ పైడిపల్లి బృందావనం, రాధాకృష్ణ జిల్, వినాయక్ నాయక్, గోపీచంద్ మలినేని డాన్ శీను, సురేందర్ రెడ్డి కిక్, ఊసరవెల్లి సినిమాలన్నీ ముందుగా ప్రభాస్ దగ్గరకే వచ్చాయి. కానీ వాటన్నింటినీ డార్లింగ్ వదులుకున్నారు. సింహాద్రి లాంటి మాస్ ను డీల్ చేయలేనేమోననే సందేహంతో వదులుకోగా, జిల్ సినిమాకు డేట్లు ఖాళీ లేకపోవడం, రెబల్, మిర్చి సినిమాలతో బిజీగా ఉండి నాయక్ సినిమాను వదిలేశాడు. కిక్ సినిమా చేసే సమయంలో రవితేజ ఫామ్ లో ఉండటంతో ప్రభాస్ ఓకే చెప్పేలోగా సురేందర్ రెడ్డి రవితేజ్ తో తీసేశాడు. ఇలా కొన్ని బ్లాక్ బస్టర్లను ప్రభాస్ వదులుకోవాల్సి వచ్చింది.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ డిశ్చార్జ్



అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప – 2 సినిమా భారీ కలెక్షన్స్ సాధించి రికార్డులను సైతం తిరగరాసింది. కానీ ఓ కుటుంబానికి మాత్రం తీరని విషాదాన్ని మిగుల్చింది. 'పుష్ప 2' ప్రీమియర్స్ తరుణంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. అల్లు అర్జున్ మీద అభిమానంతో సినిమా చూడడానికి వచ్చిన ఓ కుటుంబానికి అనుకోని చేదు ఘటన జీవితాంతం మర్చిపోలేని విషాదాన్ని మిగుల్చింది. ఆ ఘటన కారణంగానే అల్లు అర్జున్ సైతం జైలుకు వెళ్లారు.అల్లు అర్జున్ మీద అభిమానంతో రేవతి అనే మహిళ, ఆమె భర్త, కుమారుడు శ్రీ తేజ్ తో కలిసి 'పుష్ప 2' ప్రీమియర్స్ చూడడానికి సంధ్య థియేటర్‌కు వచ్చారు. అయితే అదే సమయంలో అల్లు అర్జున్ కూడా అక్కడికి రావడంతో ఆయనను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తరుణంలోనే రేవతి మరణించగా, శ్రీతేజ్‌కు ఊపిరి ఆడకపోవడంతో బ్రెయిన్ డ్యామేజ్ అయ్యింది. వెంటనే బాలుడిని హుటాహుటినా ఆస్పత్రికి తరలించారు.డిసెంబర్ 4వ తేదీన ఈ దుర్ఘటన చోటు చేసుకోగా.. అప్పటి నుంచి శ్రీతేజ్‌కు ఆసుపత్రిలో చికిత్స అందిస్తూనే ఉన్నారు. అల్లు అర్జున్, అల్లు అరవింద్ సహా పలువురు ప్రముఖులు సైతం శ్రీ తేజ్ ను చూడడానికి హాస్పిటల్ కు వెళ్లడం.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. శ్రీతేజ్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ కూడా ఇచ్చారు. అయితే అప్పటి నుంచి కోమా లోనే ఉన్న శ్రీ తేజ్ ఇప్పుడు హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయినట్టు తెలుస్తోంది.కానీ శ్రీ తేజ్‌కు జరిగిన బ్రెయిన్ డ్యామేజ్ తీవ్రంగా ఉండడంతో ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదని చెబుతున్నారు.

# సోషల్ మీడియాలో ఫోన్ నెంబర్ షేర్ చేసిన ప్రముఖ హీరోయిన్



ప్రముఖ నటి పాయల్ రాజ్ పుత్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అజయ్ భూపతి దర్శకత్వంలో.. కార్తికేయ హీరోగా వచ్చిన "ఆర్ఎక్స్ 100" సినిమాతో టాలీవుడ్ కి పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్న ఈ భామ.. ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. ఆ సినిమాలో తన నటనకి ప్రేక్షకుల నుంచే కాకుండా ప్రముఖుల దగ్గర నుంచి ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత వరుసగా ఆఫర్స్ వచ్చినా.. ఈమెకు సరైన హిట్ దక్కలేదనే చెప్పాలి.రవితేజ, వెంకటేష్ లాంటి స్టార్ హీరోలతో కలిసి నటించినా కూడా పాయల్ సరైన సక్సెస్ దక్కించుకోలేకపోయింది. గత ఏడాది మళ్లీ అజయ్ భూపతి దర్శకత్వంలో ఆమె నటించిన 'మంగళవారం' మూవీతో మళ్లీ సాలిడ్ హాయి అందుకుంది. ఇక ఆ సినిమా తర్వాత పాయల్ నటనకు ప్రశంసలు వచ్చినా.. ఆఫర్లు మాత్రం ఆశించినంతగా రాలేదు. ఇక రీసెంట్ గానే మంగళవారం సీక్వెల్ అనౌన్స్ చేశారు. ఆ చిత్రంలో పాయల్ కనిపించే ఛాన్స్ లేదని టాక్ నడుస్తోంది.

ఇక సినిమాల పరంగానే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటుంది ఈ భామ. రీసెంట్ గానే నెపోటిజం గురించి షాకింగ్ కామెంట్స్ చేస్తూ ఓ పోస్ట్ పెట్టింది. అది కాస్తా ఫుల్ వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు లేటెస్ట్ గా తన ఇన్ స్టాగ్రామ్ స్టోరీ లో ఏకంగా ఫోన్ నెంబర్ ని షేర్ చేయడం హాట్ టాపిక్ గా మారింది. దీంతో ఆ నెంబర్ కి తెగ ఫోన్లు చేసేస్తున్నారు నెటిజన్లు.

ఇంతకీ ఫోన్ నెంబర్ షేర్ చేయడానికి కారణం ఏంటంటే.. పాయల్ రాజ్‌పుత్ ఇంట్లో ఓ పెట్ ఉంటుందని.. ఇప్పుడు దానికి ఇంకో ఐదు పిల్లలు పుట్టాయని పోస్ట్ చేసింది. వీటన్నంటికి సపరేట్‌గా ఓ షెల్టర్ చూస్తున్నానని.. పెట్స్ కోసం చూస్తున్నవారు .. పెట్స్ కి మంచి స్పోర్ట్ ఇస్తూ షెల్టర్ ఇవ్వగలిగే వారు తనని సంప్రదించాలని ఆ పోస్ట్ పెట్టినట్టు తెలుస్తోంది. అందుకే ఫోన్ నంబర్ కూడా షేర్ చేసినట్టు ఆమె టీం వివరించారు.మరోవైపు పాయల్ రాజ్‌పుత్ కెరీర్ గురించి సినీవర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. ఆర్ఎక్స్ 100 తర్వాత చేసిన సినిమాల్లో గళం షో కి పరిమితం అవ్వడం.. చేసిన సినిమాలు వరుసగా ఫ్లాప్ అవ్వడం

ఈ భామ కెరీర్ కి మైనస్ అయ్యాయని.. కెరీర్ ముగిసే దశకు వచ్చిన తరుణంలో మంగళవారం సినిమతి కమ్ బ్యాక్ ఇచ్చిందని.. అనుకుంటున్నారు. ప్రస్తుతం ఆమె చేతిలో పలు ప్రాజెక్టులు ఉన్నప్పటికీ.. మళ్లీ పాయల్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో అని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఏమున్నాడు రా బాబు..
## వేటాడే సింహం లాగా మహేష్ న్యూ లుక్



సూపర్ స్టార్ మహేష్ బాబు – దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ మోస్ట్ ప్రెస్టీజియస్ ఫిల్మ్ గా.. మహేష్ బాబు కెరీర్ ల లోనే అత్యంత భారీ బడ్జెట్ తో ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఈ మూవీలో మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, బాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా కూడా నటిస్తున్నారు. %యూవీదీ%29అనే వర్కింగ్ టైటిల్ తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది ఈ చిత్రం. రీసెంట్ గానే ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో ఈ మూవీ షూటింగ్ లో ఓ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. దీంతో మహేశ్ బాబు, రాజమౌళి, ప్రియాంక చోప్రాతో అక్కడి అభిమానులకు ఫోటోలు ఇవ్వడంతో.. అవి కాస్త వైరల్ అయ్యాయి.ఇప్పటికే రెండు షెడ్యూల్ షూటింగ్ పూర్తవగా.. త్వరలోనే మరో షెడ్యూల్ ప్రారంభం కానుంది. దీంతో ప్రస్తుతం షూటింగ్ నుంచి కొంచెం బ్రేక్ తీసుకున్న మహేష్ బాబు.. ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేస్తున్నారు. ఈ సినిమా కోసం మహేష్ సరికొత్త లుక్‌లోకి మారాడు. జుట్టు పెంచి గుబురు గడ్డంతో, జిమ్‌లో వర్కౌట్ చేసి మరింత ఫిట్ అయ్యాడు. దీంతో ఆయన లుక్ సినిమాలో ఎలా ఉండబోతుంది అనే హాట్ టాపిక్ నడుస్తోంది.ఈ క్రమంలోనే రీసెంట్ గా తన కూతురు సితారతో కలిసి ఎయిర్ పోర్టులో పాస్ పోర్టు చూపించిన పిక్స్ ఫుల్ ట్రెండ్ అయ్యాయి.

# మోహన్ లాల్ కే అది సాధ్యం



మోహన్ లాల్ కుర్ర హీరోలకు టఫ్ ఫైట్ ఇస్తున్నాడు. ఆరుపదుల వయసులో బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తున్నాడు. ఒక సినిమా కంప్లీట్ అవ్వగానే... మరో సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్తున్న సూపర్ స్టార్ అదే టెంపోను కొన్నేళ్ళుగా కంటిన్యూ చేస్తున్నాడు. ఇప్పటికి ఎన్నో వండర్స్ తో పాటు బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులు క్రియేట్ చేసి వావ్ అనిపించుకున్నాడు. కుర్ర హీరోలకు సైతం సాధ్యం కానీ సరికొత్త రికార్డులను సృష్టిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారుతున్నాడు.మొన్నటి కి మొన్న 'ఎల్ 2 ఎంపురాన్' తో హిట్ ను సొంతం చేసుకున్నాడు. ఎన్నో వివాదాలు చుట్టు ముట్టినా బాక్సాఫీస్ దగ్గర తగ్గేదే లే అన్నట్లు కలెక్షన్ల వర్షం కురిసింది. ఇక రీసెంట్ గా 'తుడరుమ్' వచ్చి బాక్సాఫీస్ కింగ్ గా మారిపోయాడు. ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కిన ఈ మూవీకి మలయాళంలో మంచి విజయం దక్కింది. తెలుగులోనూ అదే పేరుతో ఈ సినిమా డబ్ అయ్యింది. రీసెంట్ గా కేరళలో మొదటి నాలుగు రోజుల్లోనే అత్యధిక వసూళ్లతో పాటు ఆడియెన్స్ మెప్పు పొందిన సినిమాలు మోహన్ లాల్ వే కావడం విశేషం.ఈ విషయంలో ఫస్ట్ ప్లేస్ లో 'ఎల్ 2: ఎంపురాన్' నిలిచింది. ఈ సినిమాను కేవలం నాలుగు రోజుల్లో 25.65 లక్షల మంది వీక్షించారు. రెండో స్థానంలో 'లూసిఫర్' మూవీ నిలిచింది. మొదటి నాలుగు రోజుల్లో 18.7 లక్షల మంది ఈ సినిమాను చూశారు. ఇక మూడో స్థానంలో రీసెంట్ గా రిలీజైన 'తుడరుమ్' చేరింది. ఈ సినిమాను నాలుగు రోజుల్లో 17 లక్షల మంది వీక్షించారు.

# 'జైలర్ 2'లో బాలయ్య ఊహించని సర్ప్రైజ

దక్షిణ భారత సినీ పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరంగా, ఉత్కంఠగా చర్చించుకుంటున్న వార్త.. ఇద్దరు అగ్ర నటులు, రెండు భిన్నమైన సినీ ప్రపంచాల దిగ్గజాలు, అసాధారణమైన మాస్ ఫాలోయింగ్ ఉన్న సూపర్‌స్టార్ రజనీకాంత్ – నటసింహం నందమూరి బాలకృష్ణ ఒకే తెరపై సందడి చేయబోతున్నారా? అవుననే అంటున్నాయి కోలీవుడ్, టాలీవుడ్ వర్గాలు. తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'జైలర్ 2'లోనే ఈ అద్భుత, అరుదైన కలయిక చోటుచేసుకోనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది.2023లో విడుదలైన 'జైలర్' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంతటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. రజనీకాంత్ స్టైలిష్ పెర్ఫార్మెన్స్, నెల్సన్ మార్క్ టేకింగ్, అదిరిపోయే యాక్షన్ ఎలివేషన్స్, అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాను బ్లాక్‌బస్టర్‌గా నిలబెట్టాయి. ఈ సినిమా విజయానికి మరో ప్రధాన కారణం ఇతర భాషా అగ్ర నటుల భాగస్వామ్యం. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ మెగాస్టార్ మోహన్‌లాల్ వంటి వారు కీలక అతిథి పాత్రల్లో మెరిసి, కథాగమనంలో కీలక మలుపులకు కారణమయ్యారు. ఇది సినిమా స్థాయిని, అప్పీల్‌ను మరింత పెంచింది. ఇప్పుడు 'జైలర్' కు కొనసాగింపుగా వస్తున్న 'జైలర్ 2' లోనూ అదే మల్టీ-స్టారర్ మ్యాజిక్ ను రిపీట్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలోనే, 'జైలర్ 2'లో అత్యంత కీలకమైన, శక్తిమంతమైన ఒక పాత్ర కోసం తెలుగు సినీ పరిశ్రమకు చెందిన అగ్ర నటుడు నందమూరి బాలకృష్ణను సంప్రదించినట్లు కోలీవుడ్ వర్గాల నుంచి బలంగా వార్తలు వస్తున్నాయి. బాలకృష్ణ ఇమేజ్‌కు తగ్గట్టుగా, కథాగమనంలో ఆయన పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉండేలా దర్శకుడు నెల్సన్ ఒక పవర్ఫుల్ క్యారెక్టర్‌ను డిజైన్ చేశారని అంటున్నారు. ఇప్పటికే చిత్ర యూనిట్ బాలకృష్ణను కలిసి కథ చెప్పడం, పాత్ర ప్రాముఖ్యతను వివరించడం జరిగిందని, అందుకు బాలకృష్ణ సానుకూలంగా స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తమిళ సినీ వర్గాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల 'జైలర్ 2' షూటింగ్ కూడా ప్రారంభం అయిన నేపథ్యంలో, ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే, చిత్ర బృందం నుంచి లేదా బాలకృష్ణ కార్యాలయం నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషమేమిటంటే... 'జైలర్' మొదటి భాగం సమయంలోనే బాలకృష్ణను సినిమాలో భాగం చేయాలని తాను మొదట్లో అనుకున్నానని, అయితే ఆయనకున్న మాస్ ఇమేజ్ కు సరిపోయే పాత్రను అప్పట్లో సిద్ధం చేయలేకపోవడం వల్ల అది కుదరలేదని దర్శకుడు నెల్సన్ స్వయంగా ఒక సందర్భంలో వెల్లడించారు. ఇప్పుడు 'జైలర్ 2' కోసం బాలకృష్ణ ఇమేజ్, ఆయన ఎనర్జీకి తగ్గట్టుగా ఒక పవర్ ప్యాక్డ్ రోల్ ను నెల్సన్ సిద్ధం చేశారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



# శ్రీవిష్ణు పై విష్ణు సీరియస్



సోషల్ మీడియాలో మంచు ఫ్యామిలీ పై ట్రోలింగ్ కాస్త ఎక్కువగా కనిపిస్తుంది. కొన్నాళ్ళుగా ఎవరికి హిట్స్ లేకపోవడం... ఫ్యామిలీ వివాదాలు కూడా తోడవడంతో ట్రోలర్స్‌కి ఫుల్ మసాలా దొరుకుతోంది. ఇప్పటికే వీటికి అలవాటు పడిపోయిన మంచు ఫ్యామిలీలో చాలామంది ఈ ట్రోలింగ్‌ని లైట్ తీసుకుంటున్నారు. కానీ, కొన్నిసార్లు నెటిజన్స్ లిమిట్స్ క్రాస్ చేయడం.. మంచు విష్ణు మోహన్ బాబు సీరియస్ మోడ్ లోకి రావడం కూడా జరుగుతుంటుంది. అయితే ఇప్పటిదాకా బయటి వాళ్లే వీరి ఫ్యామిలీని సోషల్ మీడియాలో టార్గెట్ చేసేవారు కానీ ఇప్పుడు ఇండస్ట్రీకి చెందిన వారూ మంచు ఫ్యామిలీని టార్గెట్ చేయడం దుమారం రేపుతోంది.తాజాగా శ్రీవిష్ణు హీరోగా, అల్లు అరవింద్ నిర్మించిన 'సింగిల్' మూవీ ట్రైలర్‌లో రెండు డైలాగులు మంచు ఫ్యామిలీ సెంటిమెంట్స్‌ని హర్ట్ చేశాయని టాక్ వినిపిస్తోంది. మంచు ఫ్యామిలీ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'టీజర్‌లో విష్ణు 'శివయ్యా' అని ఎమోషనల్‌గా అరిచే డైలాగ్ ఉంది. దాన్ని 'సింగిల్' ట్రైలర్‌లో శ్రీవిష్ణు కామెడీగా కాపీ కొట్టాడు. అంతే కాదు, ట్రైలర్ ఎండ్‌లో ఒక మగాడు ఒక అమ్మాయిని లవ్ చేస్తే, అతని లైఫ్ మంచు కురిసినట్లు అవుతుంది అనే డైలాగ్ ఉంది. ఇక్కడ 'మంచు' అనే వర్డ్‌ని ఒక బూతు మాటకి రిప్లేస్‌మెంట్‌గా యూజ్ చేశారని, ఇది మంచు ఫ్యామిలీని డైరెక్ట్‌గా టార్గెట్ చేయడమేనంటూ కొందరు వాదిస్తున్నారు.మంచు విష్ణు భక్తితో 'కన్నప్ప'లో పలికిన సీరియస్ డైలాగ్‌ని కామెడీ చేయడం, పైగా మరో డైలాగ్‌తో ఇన్సల్టింగ్ వైబ్ ఇవ్వడంతో విష్ణు గట్టిగా రియాక్ట్ అయ్యాడట. అరవింద్ లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ సినిమాలో ఇలాంటి డైలాగులు ఏంటి అని ఫైర్ అవుతున్నాడని తెలుస్తోంది.

# ప్రభాస్ సందీప్ రెడ్డి 'స్పిరిట్' మూవీకి బ్రేక్..



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలు ఫినిష్ అయ్యాక సందీప్ రెడ్డితో 'స్పిరిట్' చిత్రం చేయనున్నారు. ఈ మూవీ పూర్తి అయిన తర్వాత నాగ్ అశ్విన్ తో కల్కి – 2 , ప్రశాంత్ నీల్‌తో సలార్ 2.. అలానే యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో ఒక సినిమా చేయాల్సి ఉంది. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు ఈ ఆర్డర్ మారినట్లు తెలుస్తోంది.సందీప్ తో చేయాల్సిన 'స్పిరిట్' మూవీని వెనక్కినెట్టి ప్రశాంత్ వర్మ సినిమాలో లైన్ లోకి తెస్తున్నాడంట ప్రభాస్. అయితే ఆ సినిమా వెనక్కి వెళ్ళడానికి కారణం సందీప్ పెట్టిన కండీషన్లే అని టాక్ నడుస్తోంది. 65 రోజుల వరుస కాల్షీట్స్ తో పాటు.. డూప్ లేకుండా యాక్షన్ సీన్స్ చేయాలని సందీప్ షరతులు పెట్టారని గుసగుసలు వినిపిస్తున్నాయి. దాంతో ప్రభాస్ మొదట ఓకే చెప్పినప్పటికీ.. ఇప్పుడు బిజీ షెడ్యూల్ కారణంగా ప్రశాంత్ వర్మ సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఇటలీ టూర్‌లో ఉన్న ప్రభాస్.. తిరిగి వచ్చిన ఈ విషయంపై క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు.

స్పిరిట్ మూవీలో ప్రభాస్ పోలీస్ పాత్రలో నటించానున్న విషయం తెలిసిందే. సీరియస్ కాప్ స్టోరీ అంటూ ప్రతి ఇంటర్వ్యూలో ఓ రేంజ్ ఎలివేషన్ ఇస్తున్నాడు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్ని శరవేగంగా పూర్తి చేస్తున్నారు. స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే పూర్తయిందని.. హర్షవర్ధన్ రామేశ్వర్‌తో మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా స్టార్ట్ చేశారని టాక్ నడుస్తోంది. దాంతో ప్రస్తుతం నటీనటుల వేటలో బిజీగా ఉన్నారని అంటున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో కొరియన్ యాక్టర్ లీ సహా పలువురు బాలీవుడ్ నటులు నటించనున్నట్టు ప్రచారం జరుగుతోంది.బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో తన స్టామినా ఏంటో మరోసారి నిరూపిం చుకున్నాడు. ఇక అర్జున్ రెడ్డి సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీ మొత్తానికి ఒక్కసారిగా షాక్ ఇచ్చిన సందీప్..

ఆ తర్వాత కబీర్ సింగ్ పేరుతో రీమేక్ చేసి బాలీవుడ్ లో కూడా బ్లాక్ బస్టర్ అందుకున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861